TIMES OF VARTHA (06-08-24]fGGG_times of varha main (13-2).qxd 8/6/2024 6:12 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలంగాణ | మంగళవారం, 06 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 12 | పేజీలు 08 | వెల : 6/-

ఉప ఎన్నికలు తప్పవు

ఫిరాయింపుదారులకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తాం: కేటీఆర్

ఫిరాయింపులపై సుప్రీంకు వెళ్లే యోచనలో బీఆర్ఎస్

ఢిల్లీలో రాజ్యాంగ నిపుణులు, న్యాయకోవిదులతో కేటీఆర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఉపఎన్నికలు తప్పవని, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తామని బీఆర్ఎస్ పార్టీ వరింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు హెచ్చరించారు. ఒకవైపు జాతీయ స్థాయిలో పార్టీ ఫిరాయింపులపై సుద్దులు చెప్తూ తెలంగాణలో మాత్రం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నదని మండిపడ్డారు. త్వరలోనే కోర్టుల సహాయంతో కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెబుతామని పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలోని పలువురు ప్రముఖ న్యాయకోవిదులతో, రాజ్యాంగ నిపుణులతో పార్టీ వరింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆధ్వర్యంలో నాయకుల బృందం చర్చలు జరిపింది. ఈ సందర్భంగా పార్టీ ఫిరాయింపుల విషయంలో ఇప్పటికే మణిపూర్ ఎమ్మెల్యేకు సంబంధించిన కేసుతో సహా పలు కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పులు ఇచ్చిందని రాజ్యాంగ నిపుణుడు చెట్పట్ ఆర్యమాసుందరం పార్టీ బృందానికి వివరించారు. గతంలో మాదిరిగా అనర్హత వేటు విషయంలో సుదీర్ఘకాలం నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ నాన్చలేరని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టులో వేసిన పిటిషన్‌తోపాటు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన విషయాన్ని, వాటికి సంబంధించిన పత్రాలను న్యాయ నిపుణులకు బీఆర్ఎస్ నేతలు అందజేశారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు సైతం ఎకువ కాలం వాయిదా వేసే అవకాశం లేదని న్యాయ నిపుణులు అభిప్రాయపడ్డారు. హైకోర్టు నిర్ణయం త్వరగా ప్రకటించకుంటే సుప్రీంకోర్టుకు

మిగతా 8లో..

'డెత్ చాంబర్లు'గా మారాయి

ఢిల్లీ కోచింగ్ సెంటర్ మరణాలపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ: ఢిల్లీ రాజేంద్రనగర్ యూపిఎస్‌సి కోచింగ్ సెంటర్ సెల్లార్ లైబ్రరీలో జులై 27న వరద నీరు చేరి ముగ్గురు యూపీఎస్‌సి విద్యార్థులు మృతి చెందిన సంగతి తెలిసిందే. రావూస్ కోచింగ్ సెంటర్ సెల్లార్‌లో మృతి చెందిన ముగ్గురిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయాయాదవ్ (25), తెలంగాణకు చెందిన తాన్యా సోని (25), కేరళకు చెందిన నెవిన్ డెల్విన్ (24) ఉన్నారు. ఈ సంఘటన దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించింది. దీనిపై విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈనేపథ్యంలో ఈ సంఘటనను సుప్రీం కోర్టు విచారణకు సుమోటోగా స్వీకరించింది. ఈ మరణాలపై కేంద్ర ప్రభుత్వానికి ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కోచింగ్ సెంటర్లను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఐఎఎస్ కావాలనే లక్షంతో ఢిల్లీకి వచ్చిన విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. నగరంలోని కోచింగ్ సెంటర్లు డెత్ ఛాంబర్లు (మృత్యుకుహరాలు)గా మారాయి. వాటిని సక్రమంగా నిర్వహించడంలో అధికారులు నిర్లక్షం వహించారు. ఈ సంఘటన అందరి కళ్లు తెరిపించింది" అంటూ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కోచింగ్ సెంటర్ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎన్సీఆర్ భద్రత చర్యలపై వివరణ ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇనిస్టిట్యూట్‌లో భద్రతా ప్రమాణాలు అందించేవరకూ ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించుకోవచ్చని సూచించింది. ఇప్పటి వరకు నిర్దేశించిన భద్రతా నిబంధనల ఉల్లంఘనలకు కారణాన్ని చూపించాలని కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం, ఎంసీడీని సుప్రీం కోర్టు కోరింది. భద్రతా నిబంధనలతోపాటు గౌరవ ప్రదమైన జీవితానికి సంబంధించిన ప్రాథమిక నిబంధనలను పూర్తిగా పాటించక పోతే కోచింగ్ ఇనిస్టిట్యూట్‌లు ఆన్‌లైన్‌కు మాత్రమే పరిమితం కావాల్సి ఉంటుందని హెచ్చరించింది. దేశంలోని ఏ ఇనిస్టిట్యూట్‌లు భద్రతా నిబంధనలకు లోబడి లేకపోతే వాటిని నిర్వహించడానికి అనుమతించవద్దని స్పష్టం చేసింది.

జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు

అక్రిడిటేషన్ రూల్స్‌లో కొంతభాగాన్ని కొట్టిసిన హైకోర్టు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

చిన్న పత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ - 2016లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది. చిన్న వార్తాపత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్‌నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాస రావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. 'చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ,బీ,సీ,డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు. తగిన వివరణ, సమర్థన లేకుండా మిగతావారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం చెల్లదు. రెండు నెలల్లో పారదర్శక, హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి' అని ఆదేశించింది.

తెలంగాణకు రండి.. పెట్టుబడులు పెట్టండి..

- అభివృద్ధిలో భాగస్వాములుకండి
- తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు సీఎం రేవంత్ పిలుపు
- తమ ప్రభుత్వంపై అపోహలు, ఆందోళనలు అవసరం లేదని వ్యాఖ్య
- ఆర్థిక వృద్ధిని వేగంగా సాధించే విధంగా
- నూతన పారిశ్రామిక విధానం తెస్తామని వెల్లడి
- న్యూజెర్సీలో ప్రవాసుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సీఎం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'అమెరికాకు ఆయువుపట్టు మీరే.. ఇక తెలంగాణకు రండి, ఇక్కడ పెట్టుబడులు పెట్టండి, తద్వారా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుకండి' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపునిచ్చారు. రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని ఆయన వారిని కోరారు. అమెరికాలోని న్యూజెర్సీలో ఆదివారం నిర్వహించిన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళానికి సీఎం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలొచ్చిన తెలుగువారు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్‌గా లభిస్తుంది%%%' అని వ్యాఖ్యానించారు. గతేడాది టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో తాను అమెరికాకు వచ్చానని రేవంత్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పదేండ్లపాటు సాగిన దుష్పరిపాలనకు, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మళ్లీ వస్తానంటూ తాను ఆనాడు చెప్పానని వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం అమెరికాకు వచ్చానని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందంటూ సీఎం పునరుద్ఘాటించారు. ఇప్పటికే రైతులు, మహిళలు, యువకుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీతో పాటు, ఇన్‌పుట్ సబ్సిడీగా రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు వంట గ్యాస్ సిలిండర్, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్య తదితర పథకాలను అమలు చేశామని వివరించారు. ఇది ప్రారంభం మాత్రమేననీ, భవిష్యత్తులో మరిన్ని ప్రణాళికలతో తమ ప్రభుత్వం ముందుకెళుతుందని భరోసానిచ్చారు.

తమ పరిపాలనపై అపోహలు, ఆందోళనలు అవసరం లేదని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధించేందుకు వీలుగా తమ ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకు రానుందని ఆయన వెల్లడించారు. నిధుల సమీకరణతోపాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పన, నైపుణ్యాల వృద్ధికి అందులో సమాన ప్రాధాన్యతనిస్తామని తెలిపారు.

మాపై ఎంతో విషప్రచారం

'ఎన్నికలకు ముందు మాపై ఎంతో విష ప్రచారం చేశారు. గిట్టని వాళ్లందరూ కాంగ్రెస్ అసలు అధికారంలోకే రాదంటూ ఎగతాళి చేశారు. వచ్చినా అది ఉండనే ఉండదంటూ జోకులు వేసుకున్నారు. ఇప్పుడేమో రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తోందంటూ లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వాళ్లకు తగిన బుద్ధి చెప్పాం. అబద్ధాలకోరుల

మిగతా 8లో..

కెసిఆర్‌కు నోటీసులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాళేశ్వరం ప్రాజె క్టు నిర్మాణంలో వైఫల్యాలపై విచారణ నిమిత్తం సెప్టెంబర్ 5న విచారణ కోసం హాజరు కావాలంటూ భూపాలపల్లి కోర్టు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు నోటీసులు జారీ చేసింది. ఆయనతో పాటు మరికొందరికీ నోటీసులిచ్చింది. రూ.లక్ష కోట్ల వ్యయం చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు నాటి కెసిఆర్ సర్కారే కారణమని, దీనివల్ల భారీగా ప్రజా ధ నం దుర్వినియోగం అయిందని, కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యమే దెబ్బతిందని, దీనిపై సమగ్ర విచారణ చేయాలంటూ పిటిషనర్ నాగవెల్లి రాజలింగమూర్తి భూపాలపల్లి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. బ్యారేజీ దెబ్బతిన్న అంశంపై సమగ్ర విచారణ చేయాలంటూ పో లీసు ఉన్నతాధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పిటిషనర్ వెల్లడించారు. కాళేశ్వరం ఎత్తిపోతల్లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు నాటి మం త్రి హరీశ్‌రావు, నీటి పారుదల

మిగతా 8లో..

కేటీపీఎస్ టవర్ల కూల్చివేత..

కాలం చెల్లిన విద్యుత్తు కేంద్రాల తొలగింపులో భాగంగా జెన్‌కో చర్యలు

58 ఏళ్ల నాటి నిర్మాణాలు నేలమట్టం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అవి 58 ఏళ్ల నాటి చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన గుర్తులు.. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలి విద్యుత్తు వెలుగులు అందింది అక్కడి నుంచే.. తొలి తెలంగాణ ఉద్యమం పురుడు పోసుకుంది అక్కడే.. 100 మీటర్లపైన పొడువుతో ఎంతో గంభీరంగా కనపడే పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) కూలింగ్ టవర్లు క్షణాల్లో నేలమట్టమయ్యాయి. పాల్వంచ కేటీపీఎస్ కార్యకలాపాలు, నిర్వహణ (ఓ అండ్ ఎం) కూలింగ్ టవర్ల కూల్చివేత పనులు ఎట్టకేలకు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. కాలం చెల్లిన విద్యుత్తు కేంద్రాలను కూల్చేయాలని కేంద్రం ఆదేశాలివ్వడంతో.. కేటీపీఎస్ పాత ప్లాంట్‌ను తొలగించేందుకు జెన్‌కో యాజమాన్యం చర్యలు చేపట్టింది. 2020లోనే కర్మాగారాన్ని మూసేసింది. కర్మాగారంలోని తుక్కు సామగ్రిని తీసుకోని, కూల్చేందుకు ఓ ప్రైవేటు కంపెనీకి కాంట్రాక్టు అప్పగించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆ కంపెనీ.. సుమారు 30 మంది సిబ్బందితో పేలుడు పదార్థాలను ఉపయోగించి సాంకేతికత సాయంతో

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 06-08-2024

ప్రేమ జంటకు పెళ్లి జరిపించిన వ్యాపారవేత్త రుద్రాంగి అశోక్ కుమార్ గుప్తా..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని సోమేశ్వరం ఆలయంలో సోమవారం ఒక ప్రేమ జంట బీహార్ కు చెందిన సుజిత్ అబ్బాయి, యూపీ కి చెందిన అమ్మాయి రామేశ్వరి నీ ప్రేమించి తీసుకొని పారిపోయిన ప్రేమ జంటను బాన్సువాడ పట్టణానికి తీసుకొచ్చి సోమేశ్వరం ఆలయంలో ఇరువురి కుటుంబంతో మాట్లాడి ప్రేమ జంటను కు పెళ్లి జరిపించిన బాన్సువాడ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త రుద్రంగి అశోక్ కుమార్ గుప్తా. ఈ కార్యక్రమంలో ఇరువురి కుటుంబ పెద్దలు, బంధుమిత్రులు, తదితరులు, పాల్గొన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనాన్ని పాటించండి

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం ఈరోజు నుండి ప్రారంభమై 9వ తేదీ వరకు జరుగుతుందని బిచ్కుంద గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బిచ్కుంద ఎంఆర్ ఓ సురేష్ అన్నారు. పరిసరాలు పరిశుభ్రం ఉంచుతూ చెట్లని అధికంగా పెంచుకుంటే పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళం అవుతామన్నారు. అనంతరంగ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్పల్లి గంగాధర్, ఎక్స్ జెడ్పిటిసి కమల్ కిషోర్, బట్టర్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఐకెపి ఉద్యోగులు ప్రజలు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనం విజయవంతం చేయండి

కామారెడ్డి కలెక్టర్, జుక్కల్ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే కార్యక్రమం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతంగా పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీస్ సింగ్వాన్ కోరారు. జుక్కల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని నుండి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామాల లో నిర్వహించుకోవాలని, ప్రతి పల్లె స్వచ్ఛదనంతో పాటు పచ్చదనం కూడా ఉండాలని, అధికారులు ప్రజలతో మమేకమే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ శాసనసభ్యులు తోటా లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ ప్రతి ఇల్లు ప్రతి వాడ శుభ్రంగా యుంచుకోవాలని, అలాగే ప్రతి ఇంటి ముందు చెట్లను పెంచుకోవాలని, ప్రభుత్వం చెట్లని పంపిణీ చేస్తుందని, ప్రతి గ్రామం పచ్చదనంగా ఉండాలని గ్రామస్తులు, అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ చెట్లని నాటారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు నాయకులు వినోద్, ఉమాకాంత్ కులకర్ణి, రమేష్ దేశాయ్, సొసైటీ చైర్మన్ శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణం సమతుల్యం ఉండాలంటే చెట్లను నాటి రక్షించండి

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

ప్రతి ఒకరు చెట్లను నాటాలని ప్రతి గ్రామం పచ్చదనంగా ఉండాలని చెట్లు ఉంటేనే క్షేమమని పర్యావరణ పరిరక్షకులుగా అవుతారని కావున ప్రతి ఒకరు పద్ధతిగా చెట్లను నాటి పెంచే బాధ్యతను తీసుకోవాలని జుక్కల్ శాసనసభ్యులు తోటా లక్ష్మీకాంతరావు కోరినారు. ఈరోజు జుక్కల్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెట్లని నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ఆశిష్ సాంగ్వాన్ మరియు వివిధ శాఖ అధికారులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ దనం- పచ్చదనం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం – పచ్చదనం మహోత్సవంలో భాగంగా సోమవారం బాన్సువాడ మున్సిపాలిటీ 3వ,4వ వార్డుల్లో ప్రారంభించిన రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు,మాజీ నిజామాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించి, ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, చెట్ల పెంపకం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్,మాజీ జిల్లా రైతు బంధు అధ్యక్షులు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, నాయకులు ఎజాజ్ ఖలీల్, కౌన్సిలర్లు, పట్టణ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

తాడ్ కోల్‌లో స్వచ్ఛ దనం- పచ్చదనం అవగాహన ర్యాలీ..

బాన్సువాడ గ్రామీణ మండలం తాడుకోల్ గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా, ప్రత్యేకంగా, ఐదు రోజులు పాటు నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛ ద నం– పచ్చదనం మహోత్సవ వేడుకలను బాన్సువాడ ఆర్డిఓ, మండల ప్రత్యేక అధికారి, రమేష్ రాథోడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు మహిళలు, అధికార్లు అందరితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. తాను స్వయంగా రోడ్లను శుభ్రం చేసి, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్య తతో పాటు మొక్కలను నాటి చెట్ల పెంపకం వల్ల కలిగే లాభాలను ప్రజలకు అర్థమయ్యేలా

మహోత్సవాన్ని మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డితో కలిసి ప్రారంభించిన ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్

వివరించారు. ఈ కార్యక్రమంలో తాడుకోలు గ్రామ పెద్దలు, ప్రజలు, అధికారులతో పాటు తదితరులు, పాల్గొన్నారు.

సోమేశ్వర్‌లో స్వచ్ఛదనం- పచ్చదనం మహోత్సవ ర్యాలీ..

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం బాన్సువాడ గ్రామీణ మండలం సోమేశ్వర్ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అదికారి విఠల్, జిపి సెక్రటరీ సర్సింలు, నాయకులు వీరేశం, బీమ గంగా రాం, బయ్యని క్రిష్ణ,బీమా నరేందర్, జీవన్, చామకూర రాములు, ఇలియాస్ మొదలగు ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

ఎడపల్లి కౌండిన్య గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి గ్రామ కౌండిన్య గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. గ్రామంలో కౌండిన్య గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఈమేరకు కౌండిన్య గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడిగా నటరాజ్ గౌడ్ ను 6వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షులుగా ఆర్ ఎల్లాగౌడ్, శేఖర్ గౌడ్ ను, ఉపాధ్యక్షుడిగా దయానంద్ గౌడ్, కోశాధి కారిగా బాలాగౌడ్,ప్రధాన కార్యదర్శిగా నవీన్ గౌడ్, సలహాదారులుగా వెంకట్ స్వామిగౌడ్, స్వామిగౌడ్, నరహరి గౌడ్,అంకోల్ సాయగౌడ్, పెంటగౌడ్, భూమాగౌడ్, పెద్ద రామగౌడ్, శంకర్ గౌడ్,తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌడ సంఘం అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని,తనను ఆరోసారి అధ్యక్షునిగా ఎన్నుకొన్నందుకు సభ్యులందరికి అధ్యక్షుడు నటరాజ్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

వృద్ధాప్య వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

వృద్ధాప్య వైద్య శిబిరం, ప్రభుత్వ ఆయుర్వేద ఆరోగ్య వైద్యాశాల గుత్ప,వారి ఆధ్వర్యములో, సోమవారం మాక్లూర్ ప్రధామిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో వృద్ధాప్య వైద్యం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భముగా డాక్టర్ ప్రేమలత మాట్లాడుతూ 70 మంది వృద్ధులకు వైద్యం అందించి, ఔషదాలు అందించామని తెలియ జేశారు. నిజామాబాద్(హెచ్ ఓ)ఆయుర్వేద్ద వైద్యులు డాక్టర్ నాగరాజు రావు మాట్లాడుతూ ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందిస్తామని తెలియజేశారు.అలాగే వృద్ధాప్య శిబిరం పై అవగాహన కొరకు కరపత్రాలను పంపిణి చేశారు. కార్యక్రమములో డిపియం వందన,మాక్లూర్ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ వరలక్ష్మి. ఫార్మశిష్టులు ఎన్. పురుషోత్తం, జయరాజ్, రమ్యరాణి, పారా మెడికల్ సిబ్బంది మహేష్, సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు

ఫించన్ సొమ్ములు చోరీ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ రామ్ నగర్ కు చెందిన ఇద్దరు వృద్ధుల నుంచి ఓ వ్యక్తి మాయమాటలు చెప్పి పెన్షన్ సొమ్ము చోరీ చేసిన సంఘటన చోటు చేసుకుంది.సోమవారం శ్రీ రామ్ నగర్ కు చెందిన వహీదా భీ(64)బాలమ్మ (65) లు బోధన్ పట్టణం లోని బ్యాంక్ లో పెన్షన్ సొమ్ము డ్రా చేసుకుని తిరిగి ఇంటికి వెళ్ళడానికి ఆటో కోసం ఎదురు చూస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి వీరిని మాటలలో దింపాడు. పెన్షన్ సొమ్ము ఇంకా వస్తుందని నమ్మించి ఆర్డీఓ కార్యాలయం వద్ద కు తీసుకు వచ్చాడు. వంద రూపాయలు ఇవ్వాలంటూ వారిని కోరడంతో వారు సంచి నుండి డబ్బులు తీసిన వెంటనే మొత్తం డబ్బు లాక్కొని పారిపోయాడు. మహిళలు ఏడుస్తూ ఉండటంతో ఆమ్ ఆద్మీ నాయకులు పాత్రీ కేయులు సమీర్ లు వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకు వెళ్లి ఫిర్యాదు చేయించారు. వహీదా బీ నుంచి రెండు వేలు, బాలమ్మ నుంచి నాలుగు వెలు లాక్కు వెళ్లినట్లు పేర్కొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

పిచ్చి మొక్కలు తొలగించి వెంటనే మొక్కలు నాటించాలని అధికారులకు ఆదేశం

పరిశుభ్రతతో పాటు పచ్చదనాన్ని పెంపొందించి ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పాలి

అందరికీ కనిపించే విధంగా మెనూ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కు ఆదేశం

ఉపాధి హామీ కూలీలతో కలిసి మొక్కలు నాటిన కలెక్టర్

నందిపేట్ మండల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ విద్యా సంస్థలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. నందిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాలను కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్, డార్మెటరీ, క్లాస్ రూం లను పరిశీలించారు. విశాలమైన ఆవరణ కలిగి ఉన్న ఈ పాఠశాలలో పిచ్చి మొక్కలు పెరిగి ఉండడాన్ని గమనించిన జిల్లా పాలనాధికారి, తక్షణమే వాటిని శుభ్రం చేయించి మొక్కలు నాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రతీచోట ప్రభుత్వ బడులు, వసతి గృహాలు, అన్ని కార్యాలయాలలో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పచ్చదనాన్ని పెంపొందించి ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పాలని సూచించారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8న పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసుకోవాలని, ఆలోపు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల ఆవరణలను శుభ్రం చేయించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం

భోజనం అందించాలని, పాఠశాల ప్రవేశమార్గంలోనే అందరికీ కనిపించే విధంగా మెనూ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ శాంతి కుమారిని ఆదేశించారు. మోడల్ స్కూల్, కళాశాలలో నీటి వసతి పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంతకుముందు కలెక్టర్ అయిలాపూర్ లోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. శిథిలావస్థకు చేరిన పురాతన భవనాన్ని పరిశీలించి, దాని స్థానంలో సుమారు రూ. 2.46 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించాలని రూపొందించిన ప్రతిపాదనల విషయమై ఈ.ఈ దేవిదాస్ కు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నందిపేట్ – నిజామాబాద్ ప్రధాన మార్గంలో అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుతున్న ఉపాధి హామీ కూలీలను పలకరించారు. వారితో కలిసి కలెక్టర్ కూడా స్వయంగా మొక్క నాటారు. ప్రతి రోజు కూలీ డబ్బులు ఎన్ని వస్తున్నాయని ప్రశ్నించగా, సగటున రూ.200 వరకు గిట్టుబాటు అవుతోందని కూలీలు తెలిపారు. పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలు మంజూరు చేయిస్తానని కలెక్టర్ వారికి తెలిపారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి జగన్నాథ చారీ, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విద్యార్థి అదృశ్యం.. ఆచూకీ లభ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ఇందూర్ పాఠశాలలో గత వారం క్రితం అదృశ్యమైన విద్యార్థి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద దొరికాడు. మోస్రా గ్రామానికి చెందిన బొంబాయి సాయిరాం ఇందూర్ మోడల్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. గత వారం క్రితం సాయి రామ్ పాఠశాల నుంచి వెళ్ళిపోవడంతో పాఠశాల యాజమాన్యం,విద్యార్థి తల్లిదండ్రులు పట్టణ

పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. తిరుమల నుండి తల్లి తండ్రులకు ఫోన్ కాల్ చేయడంతో ఫోన్ కాల్ ఆధారంగా పోలీసులు విద్యార్థి ఆచూకీ కనుగుని హుటాహుటిన తిరుమలకు చేరుకుని సాయిరాం ని అదుపులోకి తీసుకున్నారు. సోమవారం పాఠశాల కరెస్పాండంట్ కొడాలి కిషోర్ పోలీసులు విద్యార్థిని తల్లి దండ్రులకు అప్పగించడం జరిగింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 06-08-2024

తాగునీటి సరఫరాను మరింతగా మెరుగుపర్చాలి

ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలి...

బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కలెక్టర్ తో కలిసి ఫిల్టర్ బెడ్, వాటర్ ట్యాంకులు పరిశీలన..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రక్షిత మంచినీటిని అందించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేలా తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపర్చాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి బోధన్ పట్టణంలోని రాకాసి పేట్ లో గల వాటర్ ఫిల్టర్ బెడ్, పంప్ హౌస్ తో పాటు వివిధ ప్రాంతాలలో గల మంచినీటి ట్యాంకులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఫిల్టర్ బెడ్ లో నీటిని శుద్ధి చేస్తున్న విధానాన్ని, పంప్ హౌస్ ల పనితీరును, ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డులు, వాటర్ పైప్ లైన్ తదితర వాటిని తనిఖీ చేశారు. శుద్ధి చేసిన జలాల నాణ్యతను టెస్టింగ్ యంత్రం ద్వారా స్వయంగా తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎంత పరిమాణంలో నీటిని శుద్ధి చేస్తున్నారని అడిగారు. పట్టణంలోని అన్ని ప్రాంతాలకు తాగునీరు సరఫరా అవుతోందా అని ఎమ్మెల్యే, కలెక్టర్ మున్సిపల్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా నూతన పంప్ హౌస్ ను, ఆయా ప్రాంతాల్లో ట్యాంకుల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు సమర్పించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వాటర్ ట్యాంకులు, పంప్ హౌస్ నిర్మాణాల కోసం ప్రతిపాదించిన స్థలాలను ఎమ్మెల్యే, కలెక్టర్ సందర్శించి, అధికారులకు సూచనలు చేశారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నందున తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సరఫరా తీరును అనునిత్యం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూడాలని, శుద్ధి చేసిన తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు ప్రతిరోజు వాటర్ టెస్టింగ్ జరపాలని సూచించారు. వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయిస్తూ నీటిని క్లోరినేషన్ జరిపించాలని అన్నారు. తాగునీటి విషయంలో నిర్లక్ష్యానికి తావిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, ఆర్ డబ్ల్యుఎస్ ఈఈ రాకేష్, మున్సిపల్ కమీషనర్ శంకర్, తహసీల్దార్ విఠల్, నాయకులు గడుగు గంగాధర్, అంతిరెడ్డి రాజిరెడ్డి, పీసీసీ డెలిగేట్ గంగాశంకర్,కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు పాషా,నరేందర్ రెడ్డి, మందర్నా రవి,చీలా శంకర్,ప్రమోద్ చిన్న,విష్ణు వర్ధన్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్

ఇందూర్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

అధ్యక్ష కార్యదర్శులుగా లింబాద్రి, రవీంద్రనాథ్ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం నిజామాబాదు నగరంలోని వినాయక నగర్ సందీప్ గార్డెన్స్ లో అట్టహాసంగా జరిగింది. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బాయి లింబాద్రి, చెన్న రవీంద్రనాథ్ గుప్త, కోశాధికారి పి. రాఘవేంద్ర బాబు లతో పాటు మిగతా కార్యవర్గం చేత లయన్స్ జిల్లా ఏరియా కో-ఆర్డినేటర్ డి. యాదగిరి ప్రమాణస్వీకారం చేయించారు. అదే విధంగా నూతనంగా లయన్స్ క్లబ్ లో చేరిన పది మంది సభ్యులచే లయన్స్ జిల్లా జాయింట్ క్యాబినెట్ సెక్రెటరీ పి. లక్ష్మినారాయణ ప్రమాణం చేయించి వారికి లయన్స్ పిన్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ పి. లక్ష్మి మాట్లాడుతూ లయన్స్ క్లబ్బులు ప్రపంచ వ్యాప్తంగా నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. కొత్త సభ్యులను క్లబ్బుల్లో చేర్పించి లయన్స్ సేవల మరింత విస్తృతం చేయాలని సూచించారు. లయన్స్ పూర్వ గవర్నర్లు డి. పెంటయ్య, పి. బసవేశ్వరరావు, ఈ. వీరేశం, రీజియన్ చైర్మెన్ అనిల్ పటేల్, రీజియన్ కార్యదర్శి ద్వారకాదాస్ అగర్వాల్, జోన్ చైర్మెన్ జిల్కర్ విజయానంద్, గ్యాట్ కో ఆర్డినేటర్ నర్సింహరాజు, ప్రోగ్రామ్ చైర్మెన్ కరిపె రవీందర్, కో - చైర్మెన్ బి. గురుప్రసాద్, పూర్వ కార్యదర్శి చింతల గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

పి ఓ డబ్ల్యు డివిజన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ఏడవ మహాసభ మోపాల్ మండల కేంద్రంలో జరిగింది. ఇందులో భాగంగా మహాసభ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో డివిజన్ అధ్యక్షురాలుగా వేల్పూర్ లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా అనంతలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా రాధా, సహాయ కార్యదర్శిగా రజిత, కోశాధికారిగా అనుజ, కార్యవర్గ సభ్యులుగా బండమీద లతా, శైలజ, రాణి, సరోజన, నీలం లక్ష్మి, సంజన వీరిని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో మద్యపానానికి వ్యతిరేకంగా అశ్లీల సంస్కృతికి వ్యతిరేకంగా స్త్రీ పురుష సమానాత్వానికై పోరాడాలని, మహిళల స్వయం నిర్ణయానికి స్వేచ్ఛకై పోరాడాలని పలు తీర్మానాలు చేశారని ఆమె తెలిపారు.

చక్రేశ్వర శివాలయంలో శ్రావణమాస పూజలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

శ్రావణమాసం సందర్భంగా బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో సోమవారం ఆలయ అర్చకులు గణేష్ మహారాజ్ వేద మంత్రోచ్చారాణాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని సుందరంగా అలంకరించారు. తెల్లవారుజాము నుండి భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలి

కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతి పత్రం అందజేసిన కళాకారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల అధ్యక్షుడు చిట్టి బాబు అన్నారు. నిజామాబాద్ నగరంలోని టి ఎన్ జీ ఓ భవన్లో సిపిఐ ఉమ్మడి జిల్లాల రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమానికి విచ్చేసిన కొత్త గూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు కళాకారులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన దూధాం కళారులకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందని, కొంత మందికి ఉద్యోగాలు ఇచ్చి అర్హులైన వారికి అన్యాయం చేసిందని, దీంతో తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. తెలంగాణ అసెంబ్లీలో కళాకారులను ఆదుకోవాలని ప్రస్తావించి మాట్లాడడంతో కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో ఇంకా అర్హులైన కళాకారులు చాలా మంది మిగిలి పోయారని, పాట మీద ప్రాణంతో కళ మీద ఉన్న అభిమానంతో వేరే రంగాలలోకి వెళ్ళలేక, కుటుంబాన్ని పోషించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మా లాంటి కళాకారుల గురించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీలో తెలంగాణ కళాకారుల భవిష్యత్తు గురించి మాట్లాడాలని కోరారు. ఎమ్మెల్యే సాంబశివరావును కలిసిన కళాకారులలో కర్క రమేష్, మహేందర్, సాయిలు, సంజీవ్, గణేష్, గోపాల్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

రూ.8వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేయాలి

పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా

సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించని స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లాలో పి.డి.ఎస్.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ నిర్వహించారు. ముందుగా బైపాస్ మీదుగా కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహిస్తున్న క్రమంలో నాయకులను, విద్యార్థులను పోలీసులు అడ్డుకోగా కలెక్టరేట్ వరకు చేరుకొని ప్రధాన ద్వారం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు నిజామాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. నరేందర్, డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.. స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థుల పట్ల కనికరం చూపని కాంగ్రెస్ రేవంత్ వైఖరిని ఖండించారు. రియంబర్స్మెంట్ రాక, ఫీజులు కట్టే స్తోమత విద్యార్థులకు లేక, ఫీజులు చెల్లించకపోవడంతో కాలేజీ మేనేజ్మెంట్లు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఉన్నత చదువులకు ఇబ్బందుల దృష్ట్యా కొందరు పేరెంట్స్ అప్పులు తెచ్చి కాలేజీ ఫీజులు కడుతున్నారన్నారు. కానీ మెజారిటీ నిరుపేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేక, సర్టిఫికెట్లు కాలేజీలోనే వదిలేసి పైచదువులు ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ఫలితంగా విద్యార్థులు కాలేజీలు వదిలి పార్ట్ టైం జాబులు చేసి ఫీజులు కట్టుతున్న దౌర్భాగ్య పరిస్థితి బంగారు తెలంగాణాలో నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడం విద్యార్థులపై సర్కారుకు ఉన్న వివక్షకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్, మెస్ చార్జీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. పెరిగిన ధరల దృష్ట్యా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందలేక ప్రభుత్వ హాస్టళ్ళ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచుమని విద్యార్థులు కోరుతున్నా రేవంత్ సర్కార్ పెడచెవిన పెడుతుందన్నారు. మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాల్సిన ప్రభుత్వం, కనీసం బకాయిలను కూడా విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, తక్షణమే పాత బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. కే. అశుర్, ఎల్. అనిల్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి చందు, కోశాధికారి నిఖిల్, జిల్లా నాయకులు మహిపాల్, నాగేష్, రంజాన్, నసీర్, మంగా, సంతోష్, అరుణ్, శ్రీకాంత్, గోపాల్, సిద్దు నితిన్, వినయ్, సాయిరాజ్, శివ, రాజేష్, కిరణ్, జంపన్న, రామ్, లక్ష్మణ్, విద్యార్థి నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు సిపిఎం పార్టీ రూ.13,600ల విరాళం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేరళ వాయనాడు జిల్లా వరద బాధితుల సహాయ నిధి రూ.13,600 సిపిఎం పార్టీ జిల్లా కమిటీ విరాళాలు సేకరించి రాష్ట్ర సిపిఎం పార్టీ ద్వారా కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి పంపించారు. విరాళాల సేకరణలో పాల్గొన్నవారు సిపిఎం పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి ప్రస్తుత కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, విగ్నేష్, నగర కమిటీ సభ్యులు నల్వాల నరసయ్య, కటారి రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ... కలెక్టర్ కార్యాలయంలో టైర్ టు టైర్ విరాళాల సేకరణ చేశామన్నారు. అందరూ కూడా తరతమస్థాయిలో మానవతా దృక్పథంతో సహాయం అందించి ఏదైనా ప్రకృతి విలయానికి నష్టపోయిన వారికి చేయూతనివ్వడానికి మేమున్నామంటూ వారి సహాయ గుణాన్ని చాటుకున్నారన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం దాన్ని జాతీయ విపత్తుగా భావించి పూర్తిస్థాయిగా సహకరించాల్సిన బాధ్యతను విస్మరించి విలవిలలాడుతూ ప్రాణాపాయంలో కొట్టుమిట్టాడుతున్న వారి కష్టాలను రాజకీయం చేస్తూ మాట్లాడుతున్నారన్నారు. మానవసేవే మాధవసేవ అనే భగవద్గీత మార్గదర్శకాలని పక్కనపెట్టి రాజకీయాలు చేయడం సిగ్గుచేటని పెద్ది వెంకట్రాములు అన్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క తీరుగా బిజెపి నాయకులు వ్యంగ్యంగా మాట్లాడతా ఉంటే దేశం దేశ ప్రజల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు. అయినప్పటికీ మీకు అండగా మేమున్నం అంటూ దేశ ప్రజల్లో భాగమైన సినీ తారలు, కొంతమంది వ్యాపారవేత్తలు, కర్ణాటక, తమిళనాడు లాంటి ప్రభుత్వాలు ముందుకొచ్చి కోట్ల రూపాయల విరాళాలు ఇచ్చి తమ దాత్రుత్వాన్ని చాటుకున్నారు. అందుకని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కమిటీ విరాళాలు సేకరించిందన్నారు. వాటిని రాష్ట్ర కమిటీ ద్వారా కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వామపక్ష ప్రజాసంఘాలు కూడా ముందుకొచ్చి విరాళాలు సేకరించి పంపాలని అందుకు జిల్లా ప్రజలందరూ తమ మానవత్వపు గొప్ప మనసుని చాటుకోవాలని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వారికి సరిపడా జాతీయ విపత్తుల జాబితా పరిగణలోకి తీసుకొని అన్ని కోణాలలో సహాయ సహకారాలు అందించాలని సిపిఎం పార్టీ నిజామాబాద్ జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేశారు.

నగరంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

హాజరైన మేయర్, మున్సిపల్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఆర్ ఆర్ చౌరస్తా నుంచి బొడ్డెమ్మ చెరువు వరకు కేంద్ర విద్యాలయం విద్యార్థులతో కలిసి ర్యాలీని నిర్వహించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ నగర మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ ప్రజలలో అవగాహన కల్పించాలని, చెత్త రహిత నగరానికి ప్రజలందరూ సహకరించాలని, తడి పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. నగరాల్లో నగరంలోని అన్ని డివిజన్లలో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, చుట్టు పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కోరారు. ప్రతి ఒకరు విధిగా మొక్కలు నాటాలని, చెట్ల పెంపకానికి సహకరించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల బారిన అన్ పడకుండా మనల్ని మనం కాపాడుకోవడానికి పరిసరాలను ఇప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంద మకరంద, డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, కార్పొరేటర్లు బట్టు రాఘవేందర్, సాయి వర్ధన్, మమత, ఇతర అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

దూదిగాంలో స్వచ్ఛదనం.. పచ్చదనం..

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

మెండోరా దూదిగాం గ్రామ ప్రజలకు స్వచ్ఛ దినం. పచ్చదనం ప్రాముఖ్యతను గ్రామ పంచాయ తీ ప్రత్యేక అధికారి షరీఫ్ఉల్ నేటి ప్రాముఖ్యతను తెలుపు చు గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం నుండి భారీ ర్యాలీ నిర్వహించినారు. గ్రామ మహిళా సంఘాలు ప్రభుత్వ ఉపాధ్యాయులు అంగన్వాడి సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఐకెపి సిబ్బంది పాల్గొని పరిసరాలు పరిశుభ్రత. పిచ్చి మొక్కలను నీటి ట్యాంకులను శుభ్రం చేసినారు. గ్రామపంచాయతీ పరిధిలో పూల మొక్కలను ప్రత్యేక అధికారి పూల మొక్కలు నాటినారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్య. ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ ఐకెపి ప్రతినిధి హారిక. అంగన్వాడి సిబ్బంది లక్ష్మి చిన్నక్క ప్రేమ ప్రభుత్వ ఉపాధ్యాయులు సునంద. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మండల మండల మైనార్టీ కోఆప్షన్ సభ్యులు బాబా తదితరులు పాల్గొన్నారు. యువతీ యువకులు గ్రామపంచాయతీ సిబ్బందికి నేటి ప్రాముఖ్యతను గ్రామ పంచాయతీ స్పెషల్ అధికారి షరీఉళ్ గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ చంద్రశేఖర్ నివేదికను గ్రామ ప్రజలకు తెలియజేస్తూ గ్రామ గాంధీ విగ్రహం నుండి శివాజీ చౌక్ వరకు నినాదాలు ర్యాలీలతో నిర్వహించినారు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిచ్చి మొక్కలను తొలగించి నీటి ట్యాంకులను శుభ్రపరచి మొక్కలు నాటినారు గ్రామ శివాజీ చౌక్ సమీపంలో దుకాణ యజమానులకు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని కోరుతూ దుకాణ యజమానులకు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించినారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 06-08-2024

ఖాతాదారులకు ఉత్తమ సేవలందించాలి

మెదక్ కలెక్టరేట్లో నూతన ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్

ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ అఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నూతన ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో నూతనంగా 19వ ఎస్బిఐ నూతన బ్రాంచ్ ను కలెక్టరేట్లో ప్రారంభించామని, ఖాతాదారులకు, కలెక్టరేట్ కార్యాలయ పనులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో ఇతర బ్యాంకుల వలె కలెక్టర్ కార్యాలయ ఎస్బిఐ బ్యాంకులో కూడా అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని సాధారణ బ్యాంక్ రుణాలు, బంగారం పై రుణాలు, వ్యక్తిగత రుణాలు లాంటి అన్ని సౌకర్యాలు ఈ బ్రాంచ్ లో కలిగి ఉంటాయన్నారు. ఖాతాదారులు, కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది నూతన ఎస్బిఐ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. త్వరలో ఏటీఎం సేవలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అరుణ జ్యోతి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహమూర్తి , బ్యాంక్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం స్వచ్ఛంగా - పచ్చగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ అఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని పక్కా కార్యాచరణతో నిర్వహించాలని టేక్మాల్ మండల, గ్రామం, బొడ్మట్ పల్లి లలోని ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తల్లిపాల వారోత్సవ కార్యక్రమం, మధ్యాహ్న భోజనం లను పరిశీలన స్వచ్ఛతనం –పచ్చదనం కార్యక్రమం పై విద్యార్థులతో ర్యాలీ బొడ్మెట్పల్లి ప్రాథమిక పాఠశాలలో మొక్క నాటి నీరు పోసిన కలెక్టర్ ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం స్వచ్ఛంగా.. పచ్చగా ఉండాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం.. స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు టేక్మాల్, బొడ్మెట్పల్లి గ్రామాల్లో కార్యక్రమాన్ని చేపట్టగా, కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరయ్యారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం దాకా చేపట్టిన ర్యాలీ లో పాల్గొన్న కలెక్టర్, డీపీఓ యాదయ్య, మహిళా సంఘాల బాధ్యులు, విద్యార్థులు పాల్గొని, నినాదాలు చేశారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం క్రింద ఆగస్టు 5 నుంచి 9 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య వివరించారు. ఈ సందర్భంగాహౌజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ పచ్చధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వారంలో రెండు రోజులు డ్రై డే గా పాటించాలని, ఇంట్లోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్హౌవస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. డెంగ్యూ వ్యాధి నియంత్రణలో జిల్లా పనితీరు మెరుగ్గా ఉందని, భవిష్యత్తు లోనూ ఇదే స్ఫూర్తి కొనసాగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అవెన్యూ ప్లాంటేషన్ కిందహౌ ఎత్తైన మొక్కలు మన నర్సరీల వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు .విద్యుత్ లైన్లు, త్రాగునీటి సరఫరా పైప్ లైన్లకు దూరంగా అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో మంచి ఫలితాలు సాధించాలని, నర్సరీ లో మంచి మొక్కలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన మేర గ్రామంలో పచ్చదనం పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, చిన్నతనం నుంచే పారిశుధ్య నిర్వ హణ పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలనిహౌ ఉపాధ్యాయులకు సూచించారు.హౌస్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం ద్వారా ఆరోగ్య తెలంగాణ సాధ్యమవుతుందని ఆ దిశగా మనమంతా కృషి చేయాలని అన్నారు. బొడ్మెట్పల్లిలో జీరో విద్యుత్ బిల్లు, గ్యాస్ సబ్సిడీదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి రండి సమస్యలను పరిష్కరించుకొండి

జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

టైమ్స్ అఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

సమస్యల పరిష్కారానికి నేరుగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చెప్పుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు జిల్లా ప్రజలకు సూచించారు. 226 ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసు కొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలి కానీ ఇతరుల మీద ఆధార పడరాదని సూచించారు. వివిధ ప్రజలు పెట్టుకున్న అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు-30, ధరణి భూ సమస్యలు-50,, పింఛన్లు కొరకు-45, రుణమాఫీ-40, ఉపాధి కోసం 05, ఇతర సమస్యలు-56, ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తుల సమర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాపై కుట్ర: ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ: బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ (క్రమబద్ధీకరణ) బిల్లు తీసుకురావడం ద్వారా డిజిటల్ మీడియా. సోషల్ మీడియా, ఒటిటి వేదికలు, వ్యక్తిగత హోదాలో రాసే, మాట్లాడేవారి 'గొంతు నొక్కేందుకు' మోడీ ప్రభుత్వం సిద్ధం అవుతోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా సోమవారం ఆరోపించారు. అటువంటి చర్యలను దేశం సహించబోదని ఆమె స్పష్టం చేశారు. భావ ప్రకటన స్వాతంత్ర్యం, పత్రికా స్వేచ్ఛ ప్రాముఖ్యం గురించి మహాత్మా గాంధీ(యంగ్ ఇండియా 1922), జవహర్‌లాల్ నెహ్రూ (1940 మార్చి) వ్యక్తం చేసిన అభిప్రాయాలను ప్రియాంక 'ఎక్స్' పోస్ట్‌లో పంచుకున్నారు. 'భావప్రకటన స్వాతంత్ర్యం, పత్రికా స్వేచ్ఛను మన పౌరులు పొందలేదనేందుకు అవి రెండు ఉదాహరణలు. వాటి కోసం లక్షలాది మంది ప్రజలు ఏళ్ల తరబడి పోరాడారు' అని ప్రియాంక తన పోస్ట్‌లో పేర్కొన్నారు. స్వతంత్ర భారత చరిత్రలో ఏ ప్రభుత్వమూ పౌరుల స్వేచ్ఛను అణచివేయాలని ఎన్నడూ ఆలోచించదని ప్రియాంక అన్నారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య..

టైమ్స్ అఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం బాపునగర్ గ్రామానికి చెందిన ఓవ్యక్తి తాగుడికి బానిసై జీవితం మీద విరక్తి చెంది సోమవారం ఉదయం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన రేపాక కుమార్ (38) అనే వ్యక్తి తాగుడికి బానిసై కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ మేరకు విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించారు. సంఘటనకు గల కారణాల ను కుటుంబీకులను అడిగి తెలుసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భార్య రేపాక మౌనిక పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

5571 పీఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలి

బదిలీ అయిన ఎస్జీటీలు అందరినీ రిలీవ్ చేయాలి

బకాయి పడిన 6 - డిఏ లను విడుదల చేయాలి

పిఆర్సి రిపోర్ట్ ను తక్షణమే తెప్పించుకోవాలి

టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యానంద్ డిమాండ్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

ప్రాథమిక పాఠశాలల్లో 5571 ప్రధానోపాధ్యాయుల పోస్టులను వెంటనే మంజూరు చేయడంతో పాటు ఇటీవల జరిగిన ట్రాన్స్ఫర్ లలో ఎస్జిటీలు అందరినీ రిలీవ్ చేయాలని టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. సత్యానంద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక మల్లు స్వరాజ్యం ట్రస్టు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి. సత్యానంద్, ఓ. రమేష్ మాట్లాడుతూ అసెంబ్లీలో గత ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ప్రకారం 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి సర్వీసు నిబంధనల జి.ఓ. 11, 12 లను సవరించి డిగ్రీ, బిఎడ్ అర్హతలతో నియామకమైన ఎస్ జి టిలకు కూడా ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇటీవల బదిలీ అయిన ఎస్ జి టి ఉపాధ్యాయులందరిని వెంటనే రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. సర్వీసు నిబంధనల సవరణకు ముందు ఏర్పడిన స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హింది, ఫిజికల్ డైరెక్టర్ ఖాళీలను కామన్ సీనియారిటీ ప్రకారం ఎల్ జి టి లకు పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని గతంలో టీఎస్ యుటిఎఫ్ చేసిన ప్రాతినిధ్యం పరిగణలోకి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కాబట్టి తక్షణమే ప్రైమరీ స్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ లో పని చేస్తున్న టీచర్స్ కి ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బకాయి పడిన ఆరు డి ఎ లను తక్షణమే విడుదల చేయాలని, పిఆర్సి రిపోర్టును తెప్పించుకుని ఫిట్ మెంట్ ను తేది: 01.07-2023. నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు 317 జి .ఓ. వల్ల స్థానికత కోల్పోయిన టీచర్స్ అందరినీ సొంత జిల్లాలకు కేటాయించాలనీ, ట్రెజరీ ఆమోదం పొంది ఆర్థికశాఖ వద్ద మూలుగుతున్న బిల్లులను క్లియర్ చేయాలనీ, సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలనీ డిమాండ్ చేశారు. నూతన నియామకాలు చేపట్టి ఖాళీలను భర్త చేయాలని కోరారు. అదేవిధంగా కేజీబీవీ, యుఆర్ఎస్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి మినిమం టైం స్కేల్ చెల్లించాలనీ, వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలనీ, సమానపనికీ సమానవేతనం చెల్లించి రెగ్యులర్ వారితో సమానంగా సెలవులు వర్తింప చేయాలనీ, నైట్ డ్యూటీలను రద్దు చేసి కేర్ టేకర్లను నియమించాలనీ డిమాండ్ చేశారు. అదేవిధంగా గురుకుల పాఠశాలల టైం టేబుల్ లను సాధారణ పాఠశాలలతో సమానంగా మార్చాలనీ, నైట్ డ్యూటీ నుంచి విముక్తి కలిగించి కేర్ టేకర్లను నియమించాలనీ, పదోన్నతుల్లో జరిగిన నష్టాన్ని నివారించి తగిన న్యాయం చేయాలనీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి కోర్టు కేసు క్లియర్ అయ్యేలా కృషి చేసి బదిలీల ప్రక్రియను పూర్తిచేయాలనీ, 010 ద్వారా వేతనాలు చెల్లించాలనీ, అన్ని పాఠశాలల్లో పారిశుద్య కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, జిల్లా ట్రెజరర్ మల్లేష్, జిల్లా కార్యదర్శులు గంగాధర్, జనార్ధన్, రాజారాం, ఆనందం, బాబులు, జిల్లా కమిటి సభ్యులు శంకర్, గంగాధర్, లక్ష్మణ్, రాజేశ్వర్, రవీందర్, బాజన్న, భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దూదిగాం గ్రామంలో స్వచ్ఛదనం.. పచ్చదనం

టైమ్స్ అఫ్ వార్త - మెండోరా

స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమంలో దూదిగాం గ్రామ ప్రత్యేక అధికారి షరీఫ్ ఆధ్వర్యంలో గ్రామ గాంధీ విగ్రహం నుండి శివాజీ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని పిచ్చి మొక్కను తొలగించి పూల మొక్కలను నాటినారు. గ్రామ పాఠశాలలోని వాటర్ ట్యాంకులను శుభ్రం చేసినారు గ్రామంలోని దుకాణ యజమానులకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్ చంద్రశేఖర్ ప్రభుత్వ ఉపాధ్యాయులు అంగన్వాడి సిబ్బంది. మహిళా సంఘాలు పదవికి ఆరోగ్య కేంద్రం వారు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎడపల్లి మండలంలో పచ్చదనం పరిశుభ్రతపై ర్యాలీలు

టైమ్స్ అఫ్ వార్త - ఎడపల్లి

పచ్చదనం పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం ప్రారంభించిందని, ఈమహౌత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎడపల్లి ఎంపీడీఓ శంకర్ సూచించారు. సోమవారం ఎడపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈమేరకు ఆయా గ్రామాల్లో విద్యార్థులతో కలిసి పచ్చదనం పరిశుభ్రతపై ర్యాలీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ శంకర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య నిర్వహణ గ్రీనరీ పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5నుంచి 9వరకు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ఎడపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో ఈకార్యక్రమం దిగ్విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సెక్రెటరీలు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం లు, సిఏలు, ఆశలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్ కేంద్రంలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం

మొక్కలు నాటిన అధికారులు

టైమ్స్ అఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో ఎంపీడీఓ, మండల స్పెషల్ ఆఫీసర్, మాజి జెడ్పి చైర్మెన్, వివిధ శాఖలఅదికారులతో కలిసి స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం సోమవారం ప్రారంభించి మొక్కలు నాటారు. ముందుగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ప్రజలకు, వివిధకల అధికారులకు, ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం పై అవగాహన కల్పించారు, ఈ కారక్రమము ఈ నెల 5 వ తేది నుండి 9 వ తేది వరకు యుంటుం దని తెలియజేశారు. ప్రతి ఒకరు మొక్కలు నాటి వాటిని రక్షించాలని, పరిశరాలను శుభ్రంగా ఉంచాలని తెలియ పరిచారు. గ్రామపంచాయతి కార్యలయం నుండివివిధ శాఖల అధికారులతో ర్యాలి నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమములో ఎంపీడీఓ శ్రీమతి క్రాంతి తోపాటు మండల స్పెషల్ ఆఫీసర్ ముత్తన్న, జిల్లాపరిషద్ మాజీ చైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు, గ్రాపంచాయతీ సెక్రెట్రి రాకేష్, వివిధ శాఖల అధికారులు అంగన్ వాడి, ఆషాలు, ప్రజలు, వీడిసి, పాల్గొన్నారు

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం అద్రవర్యంలో కామినేని హాస్పిటల్ నార్కెట్పల్లి వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఆగస్టు 6న నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిర కరపత్రాన్ని ఎస్సై జగన్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కామినేని హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియం చేసుకోవాలని సూచించారు. జనరల్ ఫిజీషియన్ ఎముకల వైద్యులు స్త్రీ వైద్య నిపుణులు దంత వైద్యులు జనరల్ సర్జరీ కంటి వైద్య నిపుణులు చిన్న పిల్లల వైద్య నిపుణులు పాల్గొననున్నారు. ఉచిత పరీక్షలు బీపీ షుగర్ దంత పరీక్షలు గుండె పరీక్ష ఊపిరితిత్తుల పరీక్ష ఉచిత మందుల పంపిణీ కలదని తెలిపారు.

జుక్కల్ ఎమ్మెల్యేనీ అడ్డుకున్న జుక్కల్ యువకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

జుక్కల్ ఎమ్మెల్యే హామి మేరకు రోడ్డు పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చిఇపుడు గెలిచాక సమస్యలను పట్టించుకోకుండ ఉండడంతో రోడ్డు పై పచి ఆందోళన కి దిగిన జుక్కల్ యువకుల సమస్యను పట్టించుకోకుండా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు వెళ్లిపోవడంతో యువకులు అగ్రహాన్ని వ్యక్తం చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ సమస్య పైన వచ్చాం ఎప్పుడు ఏమి మాట్లాడాలో ముందు నేర్చుకోవాలని యువకులను సముజాయించ డానికి ప్రయత్నం చేసినప్పటికీ పనులు తొందర్లోనే ప్రారంభిస్తామని తెలిపినప్పటికీ యువకు లు వినిపించుకోకపోవడంతో వారిపై అగ్రహాన్ని వ్యక్తం చేస్తూ అక్కడే నుండి వెళ్లిపోయారు.

అంబటికి ఘన సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నాగులవంచ గ్రామంలోని అంబటి శాంతయ్య ఇటీవల రిటైర్ ఆయన సందర్భంగా నాగుల వంచ గ్రామ యువత శాలువా కప్పి సన్మానించడం జరిగింది. అంబటి శాంతయ్య ఉపాధ్యా యులుగా ప్రధానోపాధ్యాయులుగా గత 37 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. ఒక ప్రభుత్వ ఉద్యోగిగా కాకుండా పెద్ద, చిన్న తేడా లేకుండా అందరితో ఆప్యాయంగా ,చిరునవ్వుతో ఉండే మా ఆప్తుడు 37 సంవత్సరాలు ప్రభుత్వ ఉపాధ్యాయు లుగా ఉండి, ఎందరినో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్ది మెదక్ జిల్లాలో గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులుగా పదవీ విరమణ చేసిన సందర్భంగా మా గురువుగారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము . ఈ కార్యక్రమంలో మరీదు ఆంజనేయులు, కొండా గోపి, శివ, ప్రసాద్, నితిన్, సాయి, గోపి, రాజ్ కుమార్, నాగరాజు,వెంకటేష్, బన్ను, ఎల్లయ్య, ప్రశాంత్ తదితర యువకులు పాల్గొన్నారు.

సిపిఎం చింతకాని
మండల కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

కేరళ రాష్ట్రంలో వాయనాడ్ వరద బాధితులు ఆదుకోవడం కోసం సిపిఎం చింతకాని మండ ల కమిటీ ఆధ్వర్యంలో చింతకాని లోవిరాళాల సేకరణ.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండ చర్యలు విరిగి వరదల్లో సుమారు 400 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు ఇంకా శిథిలాల కింద చాలామంది ఉండి ఉంటారని అధికారులు చెబుతున్నారని అంతటి విపత్కర పరిస్థితిలో ఉన్న ప్రజలకు మన వంతు సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో చింతకాని మండల కేంద్రంలో విరాళాలు వసూలు చేయ డం జరిగింది. ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ఇంకా దాతలు విరివిగా విరాళాల అందించి బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వత్సవాయి జానకి రాములు ,నన్నక కృష్ణమూర్తి, కాటబత్తిన వీరబాబు, గడ్డం రమణారావు ,ఆళ్ల మాధవరావు ,కొంపెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'స్వచ్ఛదనం - పచ్చదనం' అందరి సామాజిక బాధ్యత

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

గ్రామాల్లో స్వచ్ఛదనం - పచ్చదనం" అందరి సామాజిక బాధ్యతన్నారు, జిల్లా కలెక్టర్ సోమవారం కురవి మండలం నేరేడ గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం (ఐదు రోజుల) కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ ఐదు రోజుల స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో పూర్తిగా విజయవంతం చేయడానికి మండలానికి ప్రత్యేక అధికారి చొప్పున నియ మించి, గ్రామస్థాయిలో గ్రామ కార్యదర్శి విద్య వైద్య సంబం ధిత శాఖల సిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా ఈ కార్యక్రమాన్ని ఒక మహా ఉద్యమంగా తీసుకొని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు, గ్రామాలలో పచ్చదనం ప్రకృతి ధనం, ప్లాస్టిక్ వాడకు ప్రాణాలు తీయకు, ప్లాస్టిక్ కవర్ వద్దు కాటన్ సంచి ముద్దు, రోడ్లపై చెత్త వేయకు పర్యావరణన్ని పాడు చేయకు, అనే స్లోగన్స్ తో పిల్లల్లో అవగాహన కల్పించడం ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాలను ఆరోగ్యవం తంగా ఉంచేందుకు ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి వారి యొక్క స్థితిగతులను తెలుసుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు అవగాహన జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. గ్రామాలలో గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలవర్ధకమైన న్యూట్రీషియన్ ఫుడ్ అందించేందుకు పక్కా చర్యలు తీసుకుం టున్నామని, శ్యామ్, మ్యామ్, నార్మల్ గా తీసుకువచ్చేందుకు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడీ కార్యకర్తలకు ఆయన సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా మరింత ఆరోగ్యంగా గ్రామాలు ఉ ంటాయని గ్రామాల్లో అంతర్గత పరిశుభ్రత ద్వారా సీజనల్ వ్యాధులు అరికట్ట వచ్చాని, దోమలు అధికంగా నివసించే నీటి నిలువలు ఉండే ప్రదేశాలను శుభ్రంగా చేసుకోవాలని, ప్లాస్టిక్ డ్రమ్స్, టైర్లు, చిన్నచిన్న నీటి గుంతలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించా లని, క్రమం తప్పకుండా సైడ్ కాలువలు పరిశుభ్రం చేయించాలని, వాటర్ లీకేజ్ ఉంటే సరి చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకుల క్లీనింగ్ షెడ్యూల్ ప్రకారం చేయించాలని, ఆయన ఆదేశించారు. అనంతరం గ్రామంలోని సేగ్రిగేషన్ షెడ్, ను తనిఖీ చేసి తడిచెత్త పొడి చెత్త వేరుచేసి సెగ్రిగేషన్ చేయాలన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్,ను ఆకస్మికంగా తనిఖీ చేసి క్లాస్ రూమ్స్, కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి పిల్లలతో మాట్లా డారు. పిల్లలకు రుచికరమైన భోజనాలు అందించి ఆహ్లాదక రమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని ఉ పాధ్యాయులకు సూచించారు, గ్రామీణ వైద్యశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామ పరిధిలో అందిస్తున్న వైద్య సేవల గురించి రికార్డులను పరిశీలించారు ఏమైనా విష జ్వరా లు వచ్చాయా వైద్య చికిత్సలు అందించారా అనే వివరాలను స్థానిక వైద్యాధికారిని డాక్టర్ ఝాన్సీ ని అడిగి తెలుసుకున్నారు ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించి ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళిక యాక్షన్ ప్లాన్ తో ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరసింహ స్వామి, తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, పంచాయతీ సెక్రెటరీ యుగేందర్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని కడపగండి తండా కు చెందిన కె. హనుమంత్ 60.000,కే. ప్రవీణ్ రూ.34,000,కే. కిషన్ రూ.19,500ల చెక్కులను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును కడపగండి తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రామకోటి సోమవారం రోజున వారికి అందించటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు అండగా ఉంటుందన్నారు,ఈ కార్యక్రమంలో నాయకులు రాము,మోహన్,రాజు,శ్రీను,నాను, రంజీ,బుజ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్యూషన్ కు వెళ్లి అదృశ్యమైన బాలుడు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ట్యూషన్ కు వెళ్లి ఓ బాలుడు అదృశ్యమైన సంఘటన ఆదివారం మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మీర్ పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డిఎన్ఆర్ కాలనీలో నివసించే మహిధర్ రెడ్డి (13) అనే బాలుడు ఎస్ ఆర్ డి జి పాఠశాలలో 8వ తరగతి విద్యనభ్యసిస్తున్నాడు. ఈ క్రమం లో ఆదివారం సాయంత్రం ట్యూషన్ కు వెళ్లిన బాలుడు రాత్రి 8 గంటలు దాటిన ఇంటికి చేరుకోకపోవడంతో అనుమానం వచ్చిన బాలుడి తల్లిదండ్రులు అదే రోజు రాత్రి మీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు స్వీకరించిన ఇన్స్పెక్టర్ నాగరాజు దర్యాప్తు చేపట్టి సీసీ కెమెరాల ఫుటేజ్ పరిశీలించగా హెల్మెట్ ధరించిన ఓ వ్యక్తి తన టు వీలర్ పై బాలుడిని తీసుకువెళుతున్నట్లు ఫుటేజ్ లో దృశ్యాలు కనిపించాయి. అదృశ్యమైన బాలుడి ఆచూకీని కనుగొనేందుకు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే బాలుడి ఆచూకీ కనుక్కుంటామని ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

పుట్టినరోజు వేడుకలు లో తీవ్ర విషాదం..

హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ ప్రమాదవశాత్తు మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవీ నగర్ కాలనీలో సీ ఐ శేఖర్ ఇంటిలో జరిగిన ఒక బర్త్ డే పార్టీ వేడుకలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కూకట్ పల్లి సీఐ ముత్తు తెలిపిన వివరాల ప్రకారం, రాచకొండ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ లో సిఐగా విధులు నిర్వహిస్తున్న సిఐ శేఖర్ ఇంటిలో జరిగిన బర్త్ డే విందుకు సుమారు 30 మంది మిత్రులను ఆహ్వానిం చారు. కాగా అందులో పదిమంది పోలీసు సిబ్బంది ఉన్నారు. వీరంతా డిన్నర్ చేస్తున్న సమయంలో హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ ప్రమాదవశాత్తు మూడవ అంతస్తు పై నుండి కిందకు పడిపోవడంతో తనకు బలమైన గాయాలు కాగా ఘటనా స్థలంలోనే మృతి చెందిన సమాచారం, డేవిడ్ కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు 194 డిఎన్ఎస్ఎస్ కేసు నమోదు చేసిన కూకట్పల్లి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు..

కళాశాల భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

మున్సిపల్ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తో పాటు ఇంటర్మీడియట్ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు మున్సిపల్ కేంద్రంలోని నెల్లిబండ తండా రోడ్లో ఉన్న గిరిజన బాలికల కళాశాల హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుమలగిరి మండల ప్రజల విద్యార్థుల చిరకాల వాంఛ అయిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ను గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విన్నవించగా జిల్లా మంత్రుల సహకారంతో వెంటనే కళాశాలను మంజూరు చేశారని ఆయన అన్నారు దీంతో నిరుపేద విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా మండల కేంద్రంలోనే ఉన్నత విద్యను అభ్యసించవచ్చునని ఆయన అన్నారు , గతంలో నిరుపేద విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేటు కళాశాలలో చదవలేక మధ్యలోనే విద్యకు స్వస్తి చెప్పేవారని అన్నారు తాను ఎమ్మెల్యేగా గెలిపించిన తర్వాత ఈ ప్రాంత ప్రజల అభిప్రాయం మేరకు కళాశాలను మంజూరు చేయించానన్నారు. త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు డిడి లక్ష్మారెడ్డి, డీఈవో కృష్ణయ్య నరసింహ సునీల్ తిరుమలగిరి మున్సిపల్ చైర్పర్సన్ చాగంటి అనసూయ రాములు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జిమ్మి లాల్, కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్ పత్తే పురం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

బాలానగర్ ఫలహారం బండి ఊరేగింపులో
మొదటి స్థానం దక్కించుకున్న అనీష్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బోనాల పండుగ అనగానే తెలంగాణ రాష్ట్రంలో ఎంతో వైభవంగా జరుపుకునే పండుగ హైదరాబాదులోని బాలనగర్ లో కట్ట మైసమ్మ తల్లి పలహారం బండి ఊరేగింపు ఎంతో ఘనం గా జరిగినాయి, వారిలో ముఖ్యంగా ప్రజలను ఆకర్షించే విధంగా డప్పు వాయిద్యాలతో వేషధారణలతో ఎంతో కనుల పండుగ నిర్వహించిన దాసరి అనీష్ రెడ్డి , వారితో పాటు బాలనగర్ కాలనీవాసులు పలువురు అమ్మవారికి తొట్టేలు పలహారం బండి ఊరేగింపులు జరిపారు, ఈ ఊరేగింపు జరిపిన వారిలో మొట్టమొదటి స్థానంలో వచ్చిన అనీష్ రెడ్డి దండు సాయి కిరణ్ కు మొదటి బహుమతి అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్, వారితోపాటు రాష్ట్ర మహిళా నాయకురాలు పుష్పారెడ్డి, పులి శివకుమార్, మిత్ర మండలి సభ్యులు చేదుల్ల ప్రదీప్, జనార్ధన్ గౌడ్, సుధం రాము, అమర్, లక్ష్మణ్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, టింకు గౌడ్, విష్ణు పటేల్, ప్రేమ్ చంద్, తదితరులు పాల్గొన్నారు...

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 06-08-2024

స్వచ్ఛదనం-పచ్చదనానికి శ్రీకారం

ఈ నెల 5 నుంచి 9 వ తేదీ దాకా జిల్లాలో కార్యక్రమాలు

ఇప్పటికే కార్యాచరణ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

పరిశుభ్రత, పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం.. పచ్చదనానికి శ్రీకారం చుట్టనుంది. ఈ నెల 5 వ తేదీ నుంచి 09వ తేదీ దాకా ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. రోజు వారిగా చేయాల్సిన పనుల ప్రణాళికను విడుదల చేసింది. వార్డు, గ్రామ పంచాయతీ టీమ్ సభ్యులు రోజూ ఆయా కార్యక్రములు పర్యవేక్షిస్తూ.. కలెక్టర్ నివేదించాలి.

మొదటి రోజున..

ఈ నెల 5 వ తేదీన స్థానిక నాయకులు, మహిళా సంఘాలు, యూత్, వార్డు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి, ర్యాలీ తీయనున్నారు. మహిళా సంఘాల సమావేశంలో ప్రచార చిత్రాల ద్వారా వీధి కుక్కల బెడద, ఇంటి స్థాయిలో చెత్తను వేరు చేయడంపై చేపట్టాల్సిన కార్యకలాపాల పై చర్చించాలని, అవగాహన కల్పించాలని సూచించింది. అన్ని గృహాల నుంచి వేరు చేయబడిన వ్యర్థాలను సేకరించడం, కంపోస్ట్ తయారు చేయాలని తెలిపింది. పాఠశాలల్లో పారిశుధ్యం, తోటల పెంపకం, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకంతో కలిగే దుష్పరిణామాల పై ప్రసంగం, వ్యాస రచన పోటీలు నిర్వహించాలని, వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయాలని, ఏరియాల వారిగా శుభ్రత, రోజువారీ ప్రాతిపదికన చెత్త హాని కలిగించే పాయింట్ల పై దృష్టి పెట్టాలని ఆదేశించింది. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్‌వాడీ లు, హాస్టళ్లు, పీహెచ్‌సీ లు, బస్ స్టాప్‌లు, ఇతర ప్రభుత్వ స్థలాలు శుభ్రం చేయాలని సూచించింది.

రెండో రోజున...

త్రాగునీరు/వాననీటి హార్వెస్టింగ్ : అన్ని తాగునీటి వనరులు శుభ్రం చేయాలని, రోజూ క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే ప్రజలకు సరఫరా చేయాలని, క్లోరినేషన్ స్థాయిలు (పీపీఎం స్థాయిలు) క్లోరో స్కోప్‌లు కిట్స్ ద్వార టెస్ట్ చేయాలని ఆదేశించింది. వాటిని పునర్ జీవింప చేయడానికి చర్చించి ఏర్పాట్లు చేయాలని తెలిపింది.

మూడో రోజున...

డ్రెయిన్లు, వాటర్ స్టాగ్ నెంట్ ఏరియాలు/గుంతలు పూడ్చడం: మురికి కాలువల్లో పూడిక తీయించాలని, లోతట్టు ప్రాంతాలు, నీటి నిల్వగల ప్రదేశములను గుర్తించి, మొరం నింపాలని, నిల్వ నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేయాలని, మురికి కాలువల చివర, నీటి పారుదల సౌకర్యం లేని, నీటి నిల్వ గల ప్రదేశాలలో కమ్యూనిటి సోక్ పిట్స్ లేదా ఇంకుడు గుంతలు నిర్మించాలని ఆదేశించింది. అన్ని ప్రభుత్వ సంస్థలు, పబ్లిక్ స్థలాలు శుభ్రం చేయించాలని తెలిపింది.

నాలుగో రోజున...

మహిళా సంఘాలు బాధ్యులు, ఆశాలు, పాఠశాల సమావేశాల్లో డెంగ్యూ, మలేరియాపై అవగాహన కల్పించాలని, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులు గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థలలో అన్ని సర్వేలు నిర్వహించాలని ఆదేశించింది. పట్టణ స్థానిక సంస్థలలో జంతు జనన నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, పశు సంవర్ధక శాఖ వారి సమన్వయంతో వీధి కుక్కల సర్వే నిర్వహించాలని ఆదేశించింది.

ఆఖరి రోజున...

పబ్లిక్ ఇన్‌స్టిట్యూషన్స్/పబ్లిక్ స్థలాలు శుభ్రం చేయాలి..ప్రతి శుక్రవారం గ్రామపంచాయతీ, పట్టణ స్థానిక సంస్థలలోని అన్ని గృహాలను సందర్శించి ఆవరణలో ఉన్న అన్ని నీటి నిల్వలు తొలగించాలని, అన్ని గృహాల్లో ఉపయోగించని వస్తువులను వారి ఇంటి నుంచి తొలగించాలని ఆదేశించింది. గ్రామ పంచాయతీ, పట్టణ స్థానిక సంస్థలలో నందు ఉన్న శిథిలమైన భవనాలు/గోడలు తొలగించాలని, రోడ్డు ప్రక్కన కుళ్ళి పోతున్న చెట్లు, వాటి కొమ్మలు తొలగించాలని సూచించింది.

స్థలాలను గుర్తించి, మొక్కలను నాటాలి..

ప్రతి గ్రామపంచాయతీ, పట్టణ స్థానిక సంస్థలలో స్థలాలను గుర్తించి, మొక్కలను నాటి వన మహోత్సవం కార్యక్రమము

నిర్వహించాలని, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి సహకారం, వన్య ప్రాణులు తినే చెట్లు, గిరిజనులు విక్రయించుకునే అటవీ ఉత్పత్తుల చెట్లను పెంచాలని సూచించింది. గ్రామపంచాయతీ, పట్టణ స్థానిక సంస్థలలో నందు ఉన్నటువంటి పల్లె ప్రకృతి వనము, పార్క్ లను శుభ్రం చేయించాలని తెలిపింది. గ్రామపంచాయతీ, పట్టణ స్థానిక సంస్థలలో ఆస్తులు (స్థలములు, భవనములు ...మొదలైనవి) గుర్తించి, వాటిని జియో టాగింగ్ చేయాలని ఆదేశించింది. జిల్లాలోని అన్ని వార్డు, గ్రామ పంచాయతీ టీమ్ సభ్యులు రోజూ ఆయా కార్యక్రములు పర్యవేక్షిస్తూ.. వాటిపై కలెక్టర్ కు నివేదిక అందించాలి. గ్రామ పంచాయతీ, పట్టణ స్థానిక సంస్థలలో పరిశుభ్రత, పచ్చదనం కొనసాగించడానికి, నిరంతర ప్రాతిపదికన కార్యకలాపాలు నిర్వహించాలని, ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛదనం-పచ్చదనం" రోజుగా నిర్వహించాలని ఆదేశించింది. మునిసిపల్ కమిషనర్లు, జడ్పీ సీఈఓ, డీఆర్డీఓ, డీపీఓ, డీఎల్పీఓ, క్షేత్ర స్థాయిలో పర్యటించి, కార్యక్రమాల అమలు పై తమ నివేదికలు రోజు వారిగా కలెక్టర్ కు సమర్పించాలని సూచించింది.

స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలి. షెడ్యూల్ ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టాలి. గ్రామాలు, పట్టణాలు స్వచ్ఛంగా.. పచ్చగా ఉండేలా కృషి చేయాలి.

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజల భాగస్వామ్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

వరంగల్ జెడ్పి సీఈవో రామిరెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న మలేరియా, డెంగ్యూ మొదలగు వ్యాధుల నుండి ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి ఈనెల తొమ్మిదో తారీఖు వరకు ఐదు రోజులపాటు స్వచ్ఛదనం-పచ్చదనం అనే కార్యక్రమం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తుందని వరంగల్ జెడ్పి సీఈవో రామిరెడ్డి, వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ అన్నారు. సోమవారం మండలంలోని చెన్నారం గ్రామంలో వరంగల్ జెడ్పి సీఈవో రామిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఉప్పరపల్లి, ఇల్లంద, దిటిపల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుటకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు తహసిల్దార్ విజయసాగర్, ఎంపీఈఓ ధనలక్ష్మి, ఏపీఎం వీర్ల వేణు, ఏపీఓ నాగేష్, సిసి గోలి కొమురయ్య, స్వామి, రమేష్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రామారావు, సహజ, దేవేందర్, వివో ప్రతినిధులు దాడి భవాని, కట్టా రజిత, వివోఏలు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి పరిశుభ్రత పాటించాలి... వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలమేరకు 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ బతుకమ్మ పార్క్ వద్ద ఏర్పాటుచేసిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై మొక్కలు నాటి, జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం ద్వారా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడమే కాకుండా అవి మనుగడ సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కాలనీలో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. దోమల నివారణ, అంటువ్యాదులు అరికట్టే చర్యలు, ఇంకుడు గుంతల నిర్వహణ కొత్త ఇంకుడు గుంతల ఏర్పట్ల పై అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. ఇంకుడు గుంతల అవసరం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ఆర్.పి లు, సమాఖ్య లీడర్లు, మహిళా సంఘాల సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన సంపతి నరసయ్య కూతురు సంపతి గౌతమి రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన అరవై వేల రూపాయల చెక్‌ను స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ సోమవారం తిరుమలగిరిలోని క్యాంప్ కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదల పాలిట వరం లాంటిదని ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు నాగారం మండలం అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్ ఫణిగిరి నాతి వీరమల్లు గ్రామ శాఖ అధ్యక్షుడు కసిరెడ్డి రాంరెడ్డి రావుల సత్తయ్య ఎండోమెంట్ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ పానుగంటి నరసింహారెడ్డి వల్లాల రామయ్య పంది అవిలయ్య పంది ఉప్పలయ్య మందుల వెంకన్న బత్తుల కరుణాకర్ జాన్ వెస్లీ వల్లాల భాను యాట భాస్కర్ తిగుళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థులపై ఇసి వేటు.. మూడేళ్ల పాటు ఎన్నికలకు దూరం

చండీగఢ్ : పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన ఆరుగురు అభ్యర్థులపై ఎన్నికల సంఘం వేటేసింది. ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా ప్రకటించింది. ఈ విషయాన్ని పంజాబ్ ఎన్నికల ప్రధానాధికారి సిబిన్ సి సోమవారం తెలిపారు. ఈ ఆరుగురు 2022 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దిగారు. నిర్ధేశిత సమయంలో వీరు ఎన్నికల సంఘానికి ఈ అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచార వ్యయాన్ని సమర్పించకపోవడం చర్యకు దారితీసింది. వీరు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 78 పరిధిలో వ్యయ వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. ఇకపై వచ్చే మూడేండ్ల పాటు ఎన్నికలలో పోటీ చేయడానికి వీల్లేకుండా నిషేధించారు. దీనికి చట్టంలోని సెక్షన్ 10 ఎ నిబంధనను వాడారు. ఈ ఆరుగురు కూడా గురుదాస్‌పూర్ జిల్లాలోనే పోటీకి దిగారు. కాగా బటాలా అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన సుచా సింగ్‌పై గత నెల 15వ తేదీన ఎన్నికల సంఘం అనర్హత వేటేసింది. అదే విధంగా క్వాదియన్ అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగిన ప్రేమ్‌సింగ్, హర్దీప్ సింగ్‌లపై కూడా ఈ విధమైన అతిక్రమణలతోనే అనర్హత వేటేశారు.

మర్యాదపూర్వకంగా పాలకుర్తి ఎమ్మెల్యేను కలిసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విదేశీ పెట్టుబడులను తెలంగాణ రాష్ట్రానికి ఆహ్వానించే సమావేశానికి హాజరు కావడానికి సోమవారం అమెరికాకి వెళుతున్న శుభ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాదారపు అశోక్ లు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

సింగరేణి పరిరక్షణకు ఎల్లవేళలా పోరాటం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సింగరేణి కార్మికుల హక్కుల రక్షణ, సింగరేణి పరిరక్షణ కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్(ఏఐటీయూసీ)యూనియన్ ఎల్లవేళలా పోరాడుతూనే ఉంటుందని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు తెలిపారు. ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో సోమవారం ఏఐటియుసి ఆద్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముందుగా 2023- 24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిన కార్మికులందరికీ అభినందనలు తెలిపారు. సింగరేణి కార్మికులందరూ సమిష్టి కృషి తో సింగరేణికి లాభాలు తేస్తుంటే, యాజమాన్యం మాత్రం కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని ఆరోపించారు. కార్మికుల సంక్షేమం, రక్షణ విషయంలో యాజమాన్యం కార్మికులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని, ఇకనైనా యాజమాన్యం తన వైఖరి మార్చుకొని, కార్మిక సంక్షేమ విషయంలో ముందుండాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి ప్రైవేట్ పరం చేయాలని కుట్రలు చేస్తుందని, దానిని వ్యతిరేకించవలసిన రాష్ట్ర ప్రభుత్వ సైతం ప్రైవేటీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి మద్దతు పలకడం సిగ్గుచేటు అని అన్నారు. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాలకు అన్ని కార్మిక సంఘాలు, కార్మికులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. సింగరేణిలో భూగర్భ గనులు ఒక్కొక్కటి మూతపడుతుంటే యాజమాన్యం మాత్రం చోద్యం చూస్తుందని మండిపడ్డారు. యాజమాన్యం ఇప్పటికైన కళ్ళు తెరుచుకుని నూతన భూగర్భ గనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా కార్మికులకు అందజేయాల్సిన సీఎంపిఎఫ్ చిట్టీలు ఇవ్వడం లేదని, సరైన సమయంలో కార్మిక సీఎంపిఎఫ్ వివరాలు కార్మిక తెలియక పోవడం వలన కార్మికులు అయోమయానికి గురవుతున్నారన్నారు. ఇకనైనా యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకుని కార్మికులకు సీఎంపిఎఫ్ చిట్టీలు అందజేయాలని కోరారు. కార్మికుల సంక్షేమం కోసం ఏఐటియుసి పోరాడుతుంటే, గుర్తింపు సంఘంగా గెలవలేని ఐఎన్టియుసి నాయకులు, ఏఐటీయూసీ గెలుపును జీర్ణించుకోలేక, కార్మికులకు సమస్యలు

గాలికి వదిలేసి యాజమాన్యానికి తొత్తులుగా మారారని ఏఐటీయూసీ పై బురద జల్లే విధంగా అసత్య ప్రచారం నిర్వహించడం సిగ్గు చేటు అని, ఇకనైనా వారి వైఖరి మార్చుకోవాలని, మానుకోవాలని సూచించారు. అదేవిధంగా సిఐటియు నాయకులు ఏఐటీయూసీ యూనియన్ పై అనవసరంగా, అసత్య ప్రచారం చేస్తుందని, ఇప్పటికైనా సిఐటియు నాయకులు తమ విధానం మార్చుకోకపోతే కార్మిక క్షేత్రంలో శిక్ష తప్పదని తెలిపారు. కోలిండియా మాదిరిగా సింగరేణి సైతం పెర్క్స్ పై ఐటిని యాజమాన్యమే తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచిన ఏఐటియుసి యూనియన్ కు గుర్తింపు పత్రం ఇవ్వకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని, వెంటనే గుర్తింపు పత్రం ఇవ్వాలని కోరారు. గుర్తింపు పత్రంలో విషయంలో యాజమాన్యం కాలయాపన చేస్తే ఉద్యమం తప్పదని తెలిపారు. సింగరేణిలో పెండింగ్ కార్మిక సమస్యలు త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ట్రేడ్ మెన్ ఇంచార్జ్ టేకుమట్ల తిరుపతి, ఏరియా నాయకులు పెద్దపల్లి బానయ్య, సిహెచ్పి పిట్ కార్యదర్శి శర్మ, నాయకులు పారిపెల్లి రాజేశం, ఈ రాజేశ్వరరావు, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు జెట్టి మల్లయ్య, వెల్ది ప్రభాకర్, కే రాజయ్య యాదవ్, సిద్దం శ్రీనివాస్, కిరణ్, కుమారస్వామి యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 06-08-2024

స్వచ్ఛదనం-పచ్ఛదనంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు

ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి : కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి కేపిహెచ్బి డివిజన్ లోని 3వ ఫేస్ సంఖ్య ఆసుపత్రి వద్ద "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్ తరాల కు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని,ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, రాజేష్, సురేష్ రెడ్డి, జిహెచ్ఎంసి కార్మికులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

పర్యావరణాన్ని మనం కాపాడితే మనల్ని పర్యావరణం కాపాడుతుంది : బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పర్యావరణాన్ని మనం కాపాడితే మనల్ని పర్యావరణం కాపాడుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు తెలంగాణ ప్రభుత్వం పిలుపుమేరకు సోమవారం కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ వద్ద ఉన్న వార్డు కార్యాలయంలో స్వచ్ఛధనం- పచ్ఛదనం, కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు మొక్కలను పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లక్ష్యం గా ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కనైనా నాటాలని పిలుపునిచ్చారు నాటిన ప్రతి మొక్క మ్రాను అయ్యేలా తగిన రక్షణ చర్యలు తీసుకోవలసిన బాధ్యత మొక్క నాటిన వారిదేనన్నారు. ప్రభుత్వ హరిత తెలంగాణ లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు కార్యక్రమంలో కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు , ప్రవీణ్ ,అరవింద్ రెడ్డి బచ్చుమల్లి, శివ చౌదరి, ఫణి కుమార్, అప్పారావు, ప్రకాష్ , రజిత తదితరులు పాల్గొన్నారు.

మన్నే సతీష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన కర్క నాగరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణా స్టేట్ టెక్నాలజీ సర్వీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి భాద్యతలు చేపట్టిన మన్నే సతీష్ కుమార్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్కనాగరాజు, సదామహేష్, జి.శ్రీనివాస్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు..

వ్యాధులనుండి మన గ్రామాన్ని కాపాడుకుందాం

మండల ఎంపీడీవో రాజిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా -నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో ఉదయం స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 9 వ తేదీ దాకా జిల్లాలో కార్యక్రమాలు పరిశుభ్రత, పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం.. పచ్చద నానికి శ్రీకారం చుట్టనుంది. ఈ నెల 5 వ తేదీ నుంచి 09వ తేదీ దాకా ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. రోజు వారిగా చేయాల్సిన పనుల ప్రణాళికను విడుదల చేసింది. వార్డు, గ్రామ పంచాయతీ టీమ్ సభ్యులూ స్థానిక నాయకులు, మహిళా సంఘాలు, యూత్, వార్డు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి, ర్యాలీ తీయనున్నారు. మహిళా సంఘాల సమావేశంలో ప్రచార చిత్రాల ద్వారా వీధి కుక్కల బెడద, ఇంటి స్థాయిలో చెత్తను వేరు చేయడంపై చేపట్టాల్సిన కార్యకలాపాల పై చర్చించాలని, అవగాహన కల్పించాలని సూచించింది. అన్ని గృహాల నుంచి వేరు చేయబడిన వ్యర్థాలను సేకరించడం, కంపోస్ట్ తయారు చేయాలని తెలిపింది. పాఠశాలల్లో పారిశుధ్యం, తోటల పెంపకం, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకంతో కలిగే దుష్పరిణామాల పై ప్రసంగం, వ్యాస రచన పోటీలు నిర్వహించాలని, వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయాలని, ఏరియాల వారిగా శుభ్రత, రోజువారీ ప్రాతిపదికన చెత్త హాని కలిగించే పాయింట్ల పై దృష్టి పెట్టాలని ఆదేశించింది. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్‌వాడీ లు, హాస్టళ్లు, పీహెచ్‌సీ లు, బస్ స్టాప్ లు, ఇతర ప్రభుత్వ స్థలాలు శుభ్రం చేయాలని సూచించింది. అన్ని పారిశుద్ధ్య వాహనాలకు స్వచ్ఛ ఆటో, ట్రాక్టర్లకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టం ఇన్‌స్టాలేషన్ చేయాలని, ప్లాస్టిక్ నిషేదంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి గోడలపై వాల్ పేయింటింగ్ వేయించాలని, ప్రజలతో శ్రమదానం చేయించాలని, జంగిల్ క్లియరెన్స్ రోడ్లు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపింది. మరుగుదొడ్లు లేని గృహములను గుర్తించి, వారికీ 15 రోజులలో నూతనంగా అనుమతులు ఇచ్చి పూర్తి చేయించాలని ఆదేశించింది.

లత నవోదయ కోచింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణంలోని లత నవోదయ, సైనిక్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్, కో కన్వీనర్ జిలకర సిద్ధార్థ లు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నవోదయ కోచింగ్ పేరిట పాఠశాల ఆవరణంలో హాస్టల్ నిర్వహిస్తూ, కోచింగ్ పేరిట గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల దగ్గర నుండి లక్షలాది రూపాయలు ఫీజుల పేరిట దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. మందమర్రిలో 1/70 ఏజెన్సీ చట్టం అమలులో ఉన్న, హాస్టల్ కు నిర్వహించుటకు ఎలాంటి అనుమతులు ఉండవని, అయినప్పటికీ మండల, జిల్లా విద్యాధికారులు నవోదయ కోచింగ్ సెంటర్ కు అనుమతులు ఇచ్చి, దోపిడికి సహకరిస్తున్నారన్నారు. విద్యార్థుల అడ్మిషన్లకు గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి విద్యాసంస్థలతో కుమ్మక్కై, విద్యార్థుల అడ్మిషన్ ఒక దగ్గర, కోచింగ్ మరో దగ్గర ఇస్తూ లక్షలాది రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దోచుకుంటున్నారని ఆరోపించారు. విద్య దోపిడీకి పాల్పడుతున్న లతా నవోదయ, సైనిక్ కోచింగ్ సెంటర్ పర్మిషన్ రద్దు చేయాలని కోరారు.

ఇప్పటికైనా కనికరించండి తాసిల్దార్ సారు!

ఆరు సంవత్సరాలుగా రైతు ఆక్రందన

పట్టాదారు పాసు పుస్తకం కోసం ప్రజావాణిలో రైతు ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని మోటమర్రి గ్రామానికి చెందిన మందా రవికుమార్ అనే రైతు తన భార్య మంద కృష్ణకుమారి పేరు మీద 2011 వ సంవత్సరంలో కొల్లిపాక వేణుగోపాలరావు అనే వ్యక్తి నుండి సర్వేనెంబర్ 73/ఆ/3 లో 2- 39 కుంటల వ్యవసాయ భూమిని కొనుగోలు చేయడం జరిగినది. తను కొనుగోలు చేసిన వ్యవసాయ భూమికి పట్టాదార్ పాస్ పుస్తకం కోసం తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా 2- 39 కుంటలకు కాను 1-39 కుంటలు మాత్రమే పాస్ పుస్తకం రావడం జరిగినదని,మిగిలిన ఎకరం పొలం తన పొలం పక్కనే కొల్లిపాక జగ్గమ్మ ద్వారా 74 సర్వే నెంబర్ లో కొనుగోలు చేసిన మోటమర్రి గ్రామానికి చెందిన గోదా లక్ష్మి భర్త స్వామి అనే మహిళ పేరు మీద పాస్ పుస్తకం రావడం జరిగినదని,ఇదే విషయంపై 2018 వ సంవత్సరం నుండి నేటి వరకు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా కానీ తన సమస్య పరిష్కారం కావడం లేదని ఇప్పటివరకు సుమారు ఐదుగురు తహసిల్దార్లు మారిన తన సమస్య మాత్రం ఇలాగే ఉందని నేడు మండల కేంద్రంలో ప్రజావాణి ఏర్పాటుచే చేసిన సందర్భంగా తన సమస్యను ప్రజావాణిలో ఫిర్యాదు చేయటానికి వచ్చానని మీడియాకు తెలియజే యడం జరిగినది. తాను కొనుగోలు చేసిన వ్యవసాయ భూమి కొలిపాక వేణుగోపాలరావు పాత పట్టాదారు పుస్తకం పాటు తన కొనుగోలు చేసినట్లు అగ్రిమెంటు, పాత పహానిలు అన్ని ఉన్నా కానీ తనకు మాత్రం ఎకరం పొలం పాస్ పుస్తకం రావడంలేదని తాను కొనుగోలు చేసిన నాటి నుండి రైతుబంధు, బ్యాంకులో రుణం లాంటివి తాను నష్టపోయినట్టు రైతు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు ఎకరం పొలం కు పాస్ పుస్తకం ఇప్పించగలరని కోరుతున్నాడు.

సాగర్‌లో జలసవ్వడి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నాగార్జునసాగర్ వైపు కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుండటంతో రిజర్వాయర్ నిండుకుండలా మారింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్‌కు భారీగా ఇన్‌ఫ్లో రావడంతో నీటిమట్టం గణనీయంగా పెరిగింది. సోమవారం ఎన్ఎస్‌పి అధికారులు సాగర్ ప్రాజెక్టుకు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. నాగార్జునసాగర్‌కు భారీగా వరద వస్తున్న నేపథ్యంలో మొదట పది గేట్లను ఎత్తి అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. క్రమంగా మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో లోతట్టు ప్రాంత ప్రజలను అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణా బేసిన్‌లోని అన్ని ప్రాజెక్టులు నిండుకుండల్లా కనిపిస్తున్నాయి. ఆల్మట్టి, నారాయణ్‌పూర్, జూరాల, తుంగభద్ర, శ్రీశైలం, అన్ని ప్రాజెక్టులు నిండుకుండల్లా మారడంతో అక్కడి నుంచి వరద నీరు మొత్తం ఇప్పుడు నాగార్జునసాగర్‌లోకి వచ్చి చేరుతోంది. దీంతో రెండేళ్ల తర్వాత నాగార్జునసాగర్ ప్రాజెక్టు గేట్లను ఎత్తారు. చివరిసారిగా 2022 ఆగస్టు 11న క్రస్ట్ గేట్లను ఎత్తారు. ఈసారి వర్షాలు బాగా కురవడం, ఎగువ నుంచి వర్షాలు బాగా పోటెత్తడంతో అటు శ్రీశైలం, ఇటు నాగార్జునసాగర్ జలాశయాలు నిండుకుండల్లా కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో సాగర్ ప్రాజెక్టులో సరిగ్గా సోమవారం ఉదయం 11 గంటలకు రెండు గేట్లను ఎత్తి, నీటిని దిగువకు విడుదల చేశారు. సాయంత్రం ఆరు గంటల వరకు పది గేట్లు ఐదు ఫీట్లు మీద ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నాగార్జునసాగర్ డ్యాం ఎస్ఇ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎడమకాలువ ద్వారా 9 నుండి పది వేల క్యూసెక్కుల నీరు వదిలి పాలేరు చెరువులను నింపిన తర్వాత రెండు ఆయకట్టలకు పుష్కలంగా నీరు వస్తుందని అన్నారు. దాదాపు నాగార్జునసాగర్ డ్యాం 590 అడుగుల మేరకు చేరుతుందని తెలిపారు. పైన ఉన్న శ్రీశైలం డ్యాంకు భారీ వరద వస్తుండడంతో నాగార్జునసాగర్ డ్యాంకు భారీగా వరద నీరు పెరిగినందున ఈఎన్‌సి అధికారుల సూచనతో ఇరిగేషన్ శాఖ మంత్రి సూచన మేరకు సోమవారం ఉదయం గేట్లు ఎత్తారని తెలిపారు. పైనుండి వచ్చే వరదను దృష్టిలో ఉంచుకొని విడతల వారీగా 14 గేట్లను ఎత్తి సాగర్ డ్యాంపై బరువు పడకుండగా వరద ప్రవాహం అంచనా వేసి నీటిని దిగువకు విడుదల చేస్తామని తెలిపారు. సోమవారం సాయంకాలానికి వరద ప్రవాహం పెరగడంతో అధికారులు మొత్తం 16 గేట్లు ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ డ్యాం ఎస్ఇ నాగేశ్వరరావు, ఈఈ మల్లికార్జునరావు, డిఇ శ్రీనివాస్, జెఇ కృష్ణయ్య, డ్యామ్ స్పెషల్ ప్రొటెక్షన్, ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు.

బస్టాండ్ ను పరిశీలించిన డిపో మేనేజర్ దినేష్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ కు కొన్ని రోజులుగా బస్సులు రాకుండా నిరుపయోగంగా ఉండటంతో సోమవారం ఖమ్మం డిపో మేనేజర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన దినేష్ కుమార్ ,ట్రాఫిక్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు తో కలిసి బోనకల్ బస్ స్టాండ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా బస్టాండ్ అభివృద్ధి కమిటీ సభ్యులు రావుట్ల సత్యనారాయణ, పల్లబోతుల గోపి, షేక్ వజీర్,బీరువాల కృష్ణ, ప్రజా జ్యోతి విలేకరి డేగల వేలాద్రి పులఖండం శ్రీను, స్థానికులతో కలిసి డిఎంకు బస్టాండ్ కు బస్సులు రాకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొనే సమస్యలను వివరించారు. స్థానికంగా నివసిస్తున్న సుమారు రెండు వేల జనాభాతో పాటు, ఇటువైపు ఉన్న గ్రామాల ప్రజలు ఖమ్మం వెళ్ళుటకు రైల్వే ట్రాక్ దాటి వెళ్లవలసి వస్తుందని మరియు జగ్గయ్యపేట, వైరా, మధిర, లాంటి ప్రాంతాలకు వెళ్ళుటకు పలు ఇబ్బందులు పడుతున్నామని, బస్టాండ్కు తిరిగి బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన డిఎం ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి త్వరలోనే బస్సులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 06-08-2024

కెసిఆర్‌కు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)..

శాఖ కార్యదర్శి రజత్ కుమార్, అప్పటి సిఎంఒ కార్యదర్శి స్మితా సబర్వాల్, అప్పటి చీఫ్ ఇంజనీర్లు, మేఘా సంస్థ నిర్మాణదారులు భాగమేనని, వీరందరిపై విచారణ చేపట్టి శిక్షించాలని పిటిషనర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రాజెక్టు వ్యయాన్ని పెంచి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, నిర్మాణానికి ముందు కనీసం సాయి ల్ టెస్ట్ కూడా చేయలేదని పిటిషనర్ ఆరోపించారు. పదే పదే డిజైన్లు మార్చారని, నిర్మాణంలో ఎక్కడా నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని పేర్కొన్నారు. వర్షాలు, వరదల ముందు, ఆ తర్వాత చేయాల్సిన పరీక్షలను, తనిఖీలను చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని గుర్తు చేశారు. మేడిగడ్డ నిర్మాణానికి సంబంధించిన పలు టెక్నికల్ అంశాలను డ్యామ్ సేఫ్టీ అథారిటీ కోరినా ఇవ్వకుండా లోపాలను దాచే ప్రయత్నం చేశారని పిటిషనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన భూపాలపల్లి కోర్టు, ఈ అంశంలో విచారణ నిమిత్తం సెప్టెంబర్ 5వ తేదీన హాజరు కావాలంటూ కెసిఆర్, హరీశ్ రావులతో పాటు మొత్తం 8 మందికి నోటీసులు జారీ చేసింది. అయితే, తొలుత ఫస్ట్ క్లాస్ ప్రిన్సిపల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ వేశానని, తన పిటిషన్‌ను కొట్టివేసిందని, దానికి కారణాలను కూడా తనకు తెలియజేయలేదని, విధిలేని పరిస్థితుల్లో హైకోర్టును ఆశ్రయించానని, ఆ తర్వాత రివిజిన్ పిటిషన్‌ను జిల్లా కోర్టులో దాఖలు చేయాల్సిందిగా సూచించడంతో ఇప్పుడు దాఖలు చేయాల్సి వచ్చిందని రాజలింగమూర్తి పేర్కొన్నారు. బ్యారేజీలోని ఏడవ బ్లాకులో పిల్లర్ భూమిలోకి కుంగిపోవడం, పెద్ద శబ్దంతో ఒక పిల్లర్‌కు పగుళ్ళు రావడంతో అసిస్టెంట్ ఇంజినీర్ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, తీవ్రవాద శక్తుల ప్రమేయం ఉన్నదనే అనుమానాన్ని వ్యక్తం చేశారని, పోలీసులు కూడా ఐపిసిలోని సెక్షన్ 427 ప్రకారం ఎఫ్ఐఆర్ (నెం. 174/2023) నమోదు చేశారని, మరుసటి రోజే దాన్ని క్లోజ్ చేశారని పిటిషనర్ గుర్తు చేశారు. గత ఏడాది అక్టోబర్ 25న మేడిగడ్డ కుంగుబాటుపై పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు నమోదు చేశానని, తర్వాత జిల్లా ఎస్‌పికి, డిజిపికి కూడా కంప్లైంట్ చేశానని రాజలింగమూర్తి పిటిషన్‌లో వెల్లడించారు. అయినా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కోర్టుకెక్కినట్లు వెల్లడించారు. కాగా, కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో మేడిగడ్డ వద్ద నిర్మించిన లక్ష్మీ బ్యారేజీ అంతర్ రాష్ట్ర వంతెన కుంగిన విషయం విదితమే. బ్యారేజీ బి -బ్లాక్‌లో 19, 20, 21వ పిల్లర్ల మధ్య ఉన్న వంతెన సుమారు 30 మీటర్ల పొడవున ఒక ఫీటు వరకు కిందికి కుంగింది. రాత్రివేళ వంతెన కుంగిపోయిన విషయాన్ని మహరాష్ట్ర వెళ్లే ప్రయాణికులు గుర్తించి బయటకు చెప్పడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇదంతా బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యంతోనే జరిగిందంటూ విపక్షాలు అప్పట్లో మండిపడిన విషయం విదితమే. ఆ తర్వాత ప్రభుత్వం మారదం.. బ్యారేజీని పరిశీలిం చడం అన్ని జరిగాయి. ఇటీవలే బిఆర్ఎస్ ఎంఎల్ఎలు కూడా ప్రాజెక్టును సందర్శించారు. అయితే, ఇప్పటికే కాళేశ్వరంపై జ్యుడీషియల్ విచారణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా భూపాలపల్లి సెషన్స్ కోర్టు విచారణ చేపడుతుండడంతో మేడిగడ్డ డ్యామేజ్ కేసు ఆసక్తిగా మారింది. మరోవైపు సెప్టెంబరు 5న విచారణ జరగనున్నందున ఈ ఎనిమిది మంది హాజరవుతారా? లేక వారి తరఫున న్యాయవాదుల్ని పంపుతారా?అనేది ఆసక్తికరంగా మారింది.

కేటీపీఎస్ టవర్ల కూల్చివేత..

(మొదటి పేజీ తరువాయి)..

8 భారీ కూలింగ్ టవర్లను క్షణాల్లో నేలమట్టం చేసింది. 1966లో ఏపీఎస్ఈబీ పాల్వంచ లో విద్యుదుత్పత్తి కోసం కేటీపీఎస్ కర్మాగారాన్ని (ఏ,బీ,సీ యూనిట్ల ను) ప్రారంభించింది. మొత్తం 3 యూనిట్ల ద్వారా 720 మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్రారంభించింది. అప్పట్నుంచి నిరంతరాయంగా విద్యుదుత్పత్తి చేస్తూ పాల్వంచ కేటీపీఎస్ ఎన్నో మైలురాళ్లను చేరుకుంది. ఖమ్మం, కొత్తగూడెం పేరు తెలియని రోజుల్లోనే పాల్వంచ పేరును కేటీపీఎస్ దేశానికి పరిచయం చేసింది. గత చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన కేటీపీఎస్ కూలింగ్ టవర్లను కూల్చడాన్ని స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు.

ఇంకా తేలని సింగరేణి లాభాలు

అధికారం మారిన....తప్పని కార్మికుల ఎదురుచూపులు

లాభాల వాటకై కార్మికుల నిరీక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

గత ఆర్థిక సంవత్సరం 2023-24లో సింగరేణి యాజమాన్యం నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాన్ని 100 శాతం చేరుకోగా, గత సంవత్సరం సింగరేణికి భారీగానే లాభాలు వస్తాయని కార్మికులు ఆశిస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరం గడిచి నాలుగు నెలలు దాటిన, ఇప్పటికీ కంపెనీకి వచ్చిన లాభాలు ప్రకటించకపోవడంతో కార్మికులు తీవ్ర నిరాశ నిస్పృహలకు లోను అవుతున్నారు. అత్యంత ఆధునికమైన శాప్ టెక్నాలజీ వాడుతున్న సింగరేణి, ఇంకా లాభాలు ప్రకటించకపోవడానికి ఏమైనా అడ్డంకులు ఉన్నాయా అని కార్మికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. లాభాల వాటా సంగతి దేవుడెరుగు, కనీసం కంపెనీకి వచ్చిన లాభాలైన ప్రకటిస్తే, కార్మికులకు కొత్తి మేర ప్రోత్సాహకరంగా ఉంటుందని కార్మిక వర్గం భావిస్తోంది.

కార్మికుల ఫైల్ ఫోటో లు

గుర్తింపు సంఘం, ప్రభుత్వం మారిన తప్పని ఎదురుచూపులు

సింగరేణిలో గత సంవత్సరం డిసెంబర్లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించగా, అందులో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) సింగరేణి వ్యాప్తంగా గుర్తింపు సంఘంగా, 11 ఏరియాలకు గాను ఆరు ఏరియాల లో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రాతినిధ్య సంఘంగా గెలుపొందడం జరిగింది. గెలిచిన సంఘాలకు గుర్తింపు సంఘం కాలపరిమితి విషయంలో గెలిచిన సంఘాలు సిఎల్సి వద్ద జరిగిన సమావేశంలో నిర్ణయించిన కాలపరిమితికి విరుద్ధంగా పట్టుదలకు పోవడంతో ఇప్పటికి గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం ఇవ్వడం లేదు. మరోవైపు రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి పాలై, అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన, నేటికి సింగరేణి సంస్థ లాభాలు ప్రకటించలేదు. లాభాల ప్రకటన విషయంలో మాత్రం ఎలాంటి తేడా లేకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం, గత గుర్తింపు సంఘమైన టిబిజికెఎస్ విధానాలనే, నేటి పోరాటాల సంఘమని చెప్పుకుంటున్న కార్మిక సంఘం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తూ ఉండటం పట్ల కార్మికులు ఎవరు గెలిచినా మాకొరిగేదేమీ లేదని వాపోతున్నారు. కంపెనీ లాభాల కోసం ఆడిటింగ్ సైతం నిర్వహించిన తర్వాతనే లాభాలను ప్రకటించడం జరుగుతుంది. ఇంకా ఆడిటింగ్ పూర్తి కాలేదా, యాజమాన్యం ఎందుకు లాభాలను ప్రకటించడం లేదని పలువురు కార్మికులు గుసగుసలాడుతున్నారు.

అసెంబ్లీలో సైతం ప్రకటించని వైనం

కోల్ బెల్ట్ వ్యాప్తంగా గతంలో అధికారంలో బిఆర్ఎస్, టిబిజికెఎస్ లపై పూర్తి వ్యతిరేకతను వ్యక్త పరుస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూర్తి మెజార్టీతో కార్మిక వర్గం గెలిపించుకోవడం జరిగింది. గతంలో సింగరేణి లాభాలను అసెంబ్లీలో ప్రకటించడం, మరికొన్నిసార్లు వాటాను సైతం ప్రకటించడం జరిగింది. కానీ ఈసారి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలోనైనా సింగరేణి లాభాలను అసెంబ్లీలో ప్రకటిస్తారని ఎదురుచూసిన కార్మికులకు నిరాశే ఎదురైంది. అసెంబ్లీ పార్లమెంటు సమావేశాలు ముగిసినందున ఇప్పుడు ఇంత పెద్దగా కోల్ బెల్ట్ ప్రాంతాల్లో ఎన్నికలు లేనందునే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో సింగరేణి లాభాలను ప్రకటించడం లేదని, కనీసం అసెంబ్లీలో సింగరేణి కార్మికుల సమస్యలను సైతం పూర్తిస్థాయిలో ప్రస్తావించలేదని పలువురు విమర్శిస్తున్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఎంపీ,ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయగా, సింగరేణి, సింగరేణి కార్మిక సమస్యలపై కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులు, అసెంబ్లీ వేదికగా స్పందించకపోవడం శోచనీయమని కార్మిక వర్గం బహిరంగనే విమర్శిస్తున్నారు.

35 శాతం వాటాకై కార్మిక సంఘాల డిమాండ్

నష్టాలతో బిఐఎఫ్ఆర్ లోకి వెళ్ళిన సింగరేణిని కార్మికులందరూ సమిష్టి కృషితో, కష్టపడి, లాభాల్లోకి తీసుకుని రావడంతో, అప్పటి కార్మిక సంఘాల ఒత్తిడితో ఆనాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం, అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో 10 శాతంతో మొదలైన లాభాల వాటా, నేటికీ కార్మికుల కష్టంతో 32 శాతం నికి రావడం జరిగింది. కొన్నిసార్లు వాటా పెంచుతూ, మరికొన్నిసార్లు అంతే వాటాను కొనసాగిస్తూ, 32 శాతం లాభాల వాటాను సింగరేణి సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు చెల్లిస్తుంది. కానీ గత మూడు, నాలుగు సంవత్సరాలుగా 35 శాతం లాభాల వాటా చెల్లించాలని అన్ని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. గతంలో ప్రతిపక్షంలో ఉన్న ఏఐటియుసి, ఐఎన్టీయూసీ లు సైతం 35 శాతం లాభాల వాటాకు డిమాండ్ చేయగా, ప్రస్తుతం అవే సింగరేణిలో నేడు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా ఎన్నికైనందున ఈసారైనా 35 శాతం లాభాల వాటా ఇప్పిస్తారా, లేక ఎంతో కొంత పెంచి, మామ అనిపిస్తారో చర్చ కార్మిక వర్గం నుండి వ్యక్తమౌతుంది. లాభాల నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించకపోతే, ప్రతిపక్షంలో ఉండి, డిమాండ్ చేసినంతా, అధికారంలోకి వచ్చినాక ఇప్పించ లేకపోతే పూర్తిగా గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ, ప్రభుత్వ అనుబంధ సంఘంగా ఐఎన్టీయూసీ విఫలమైనట్టే అవుతుందని ప్రతిపక్షాలు విమర్శించే అవకాశం ఎంతైనా లేకపోలేదు.

సింగరేణి ప్రధాన కార్యాలయం, కొత్తగూడెం

లాభాలు ప్రకటించి, 35శాతం వాటా చెల్లించాలి

మంద నరసింహారావు

ఎస్సీఈయుసిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

గత ఆర్థిక సంవత్సరం గడిచి నాలుగు నెలలు దాటిన ఇంకా యాజమాన్యం లాభాలు ప్రకటించకపోవడం సరికాదని వెంటనే లాభాలను లీకులు ఇవ్వకుండా, అధికారికంగా ప్రకటించి, కార్మికులకు 35 శాతం లాభాల వాటా ఇచ్చి, కష్టపడ్డ కార్మికుల కష్టానికి ప్రతిఫలం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

విద్యారంగ సమస్యల పరిష్కారానికై పీడీఎస్‌యు ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్

ప్రజా ప్రభుత్వంలో విద్యార్థుల సమస్యలు పట్టవా..?

పిడిఎస్‌యు జాతీయ నాయకులు ఎస్.నాగేశ్వర రావు (ఓయూ రీసెర్చ్ స్కాలర్)

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ ఉమ్మడి జిల్లా:

ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని పి.డి.ఎస్.యు. జాతీయ నాయకులు ఎస్.నాగేశ్వర రావు (ఓయూ రీసెర్చ్ స్కాలర్) ప్రశ్నించారు. సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమాలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ ధర్నా కార్యక్రమంలో భాగంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్ నుండి విద్యార్థులు భారీ సంఖ్యలో ర్యాలీగా హన్మకొండ కలెక్టరేట్‌కి చేరుకొని గంటసేపు ధర్నా నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని హన్మకొండ అడిషనల్ కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డికి, అలాగే ఏకశిల పార్క్ నుండి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ధర్నా చేసి, ఏ.ఓ.శ్రీకాంత్ కి ప్రతినిధి బృందంగా తరలివెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.నాగేశ్వర రావు మాట్లాడుతూ... పదేళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి నోచుకోలేదని, మేము అధికారంలోకి వస్తే అబివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ అధికారం చేపట్టాక ప్రభుత్వ విద్యారంగానికి మొండి చెయ్యి చూపిందని మండిపడ్డారు. తాజాగా ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేవలం 7.3 శాతం నిధులు కేటాయించి, ప్రభుత్వ విద్యార్థులకు, విద్యా సంస్థలకు తీవ్రంగా అన్యాయం చేశారని విమర్శించారు. రాష్ట్రంలోని గురుకులాలు, వసతి గృహాలకు సొంత భవనాలు లేకపోవడంతో శిథిలమైన భవనాలలో భయానక వాతావరణంలో విద్యార్థులు ఉంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా రూ.8వేల కోట్ల రూపాయల ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని సకాలంలో రిలీజ్ చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువుకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మద్యాహ్న బోజన వసతి కల్పించాలని, హై స్కూల్ స్థాయి నుండి, పీజీ స్థాయి విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసు వసతి కల్పించాలని,

ప్రభుత్వ పెద్దలకు (ప్రజాప్రతినిధులు), అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, తక్షణమే తమ వైఖరి మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని, కానీ ధరలకు తగినవిధంగా విద్యార్థులకు స్కాలర్షిప్, మెస్ ఛార్జీలు పెంచలేదని, ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందడం లేదని, తక్షణమే ప్రభుత్వం విద్యార్థుల పక్షాన మానవీయంగా ఆలోచించాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రకరకాల పేర్లతో విద్యార్థులు, తల్లిదండ్రుల వద్ద నుండి లక్షలాది రూపాయలు ఫీజుల దోపిడీకి పాల్పడుతుంటే పాలకులు చోద్యం చూస్తున్నారే తప్ప.... అరికట్టలేకపోతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే కాలంలో విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహరావు, జిల్లా నాయకులు వంశి, పృథ్వి, అఖిల్, అజారుద్దీన్, చరణ్, నిఖిల్, శ్రీ దత్త, సందేశ్, సిద్ధార్థ, అజయ్, రవికుమార్, యువ, రాహుల్, గణేష్, ఐజాక్, యాకూబ్, రాజ్ కుమార్, అబ్దుల్ రహమాన్, మహేష్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)..

వెళ్లే అవకాశం ఉన్నదని చెప్పారు.

ప్రజాక్షేత్రంలో బుద్ధిచెప్తాం

సుప్రీంకోర్టు తీర్పులతోపాటు న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణులు చెప్తున్న సలహాలు, సూచనల మేరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ తెలిపారు. నెలలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం తేలిపోతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. రాజ్యాంగ నిపుణులు, న్యాయ కోవిదులతో జరిగిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణకు రండి.. పెట్టుబడులు పెట్టండి..

(మొదటి పేజీ తరువాయి)..

మాటలు తప్పని మరోసారి నిరూపిస్తాం. హైదరాబాద్‌ను భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా అభివృద్ధి చేసే విషయంలో పోటీ పడతాం%ష%' అని రేవంత్ వ్యాఖ్యానించారు. 'మీ నైపుణ్యాలు, ప్రతిభా పాటవాలతో అమెరికాను పటిష్టంగా, సంపన్నంగా మార్చారు. ఇకపై తెలంగాణకు మీ సేవలు అందించండి, మన రాష్ట్రాన్ని మెట్రో కోర్ అర్బన్‌తోపాటు, సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తాం' అని సీఎం ఈ సందర్భంగా తెలిపారు.

ప్రశంసలు.. అభినందనలు

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ చేస్తున్న కృషిని అక్కడి తెలుగువారు ఈ సందర్భంగా ప్రశంసించారు. హైదరాబాద్ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను కూడా వారు అడిగి తెలుసుకు న్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనే ప్రభుత్వ ఆలోచనతో కలిసి వస్తామని హామీనిచ్చారు. సీఎంకు స్వాగతం పలికిన ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్ సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ.. 'మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేయటానికి మనమందరం కష్టపడాలి%ష%' అని అన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, వ్యాక్సిన్‌లు, హెల్త్‌కేర్, అర్టిఫిషియల్ రంగాలకు తెలంగాణ బలమైన స్థావరంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే పాటలు, నృత్యాలతో కూడిన చిన్నారుల భారీ ప్రదర్శన ఆకట్టుకుంది.

పలువురు ముఖ్యులతో భేటీ

ఈ సందర్భంగా అమెరికాలోని ఈస్ట్ కోస్ట్ ఇండియన్ కమ్యూనిటీకి చెందిన పలువురు ముఖ్యులతో సీఎం భేటీ అయ్యారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నట్టు ఆయన వారితో చెప్పారు. ప్రపంచస్థాయి మాస్టర్ ప్లాన్‌తో హైదరాబాద్‌ను అత్యున్నత స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలని ప్రవాసులకు సీఎం పిలుపునిచ్చారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066